ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 25 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 188 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కూలీలపై పిడుగుపాటు..ఇద్దరు మృతి

### మరో ఆరుగురికి గాయాలు



# మూసీ నిర్వాసితులకు డబుల్ ఇళ్లు

### జీవో విడుదల చేసిన ప్రభుత్వం
### నిర్మాణాలకు నష్టపరిహారం చెల్లింపు
### అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష





**హైదరాబాద్,సెప్టెంబర్ 24(అక్షరం న్యూస్)** :
హైదరాబాద్ మూసీ అభివృద్ధి ప్రాజెక్టులో నిర్వాసితులకు 16,002 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూసీలో 10,200 మంది నిర్వాసితులు కానున్నట్లు ఇప్పటికే అధికారులు గుర్తించారు. బుధవారం ఇంటింటికి వెళ్లి ఇళ్ల కేటాయింపు వివరాలను నిర్వాసితులకు తెలియజేయనున్నారు. మరోవైపు రివర్ బెడ్ ఆక్రమణలో ఉన్న 1,600 ఇళ్లను అధికారులు తొలగించనున్నారు.

## ములుగు మున్సిపల్ బిల్లును ఆమోదించండి

### గవర్నర్‌ను కలిసి విన్నవించిన మంత్రి సీతక్క



## ప్రజలకు అందుబాటులో ఉండని నేత కేసీఆర్

### అధికారం ఉన్నా..విపక్షంలో ఉన్నా ఒకటే తరహా
### ఇకముందు ప్రజలను నమ్మించడం సాధ్యం కాదు
### కెసిఆర్ తీరుపై సర్వత్రా విమర్శలకు ఇదే కారణం



**హైదరాబాద్,సెప్టెంబర్ 24(అక్షరం న్యూస్)**
కెసిఆర్ సామాన్యులకు అందుబాటులో ఉండడన్న విషయం అధికారంలో ఉన్నప్పుడే అందరికీ తెలుసు. అలాగే అధికారం కోల్పోయినా అలాగే వ్యవహరిస్తున్నారు. ఉద్యమ సమయంలో కూడా అదే ధోరణి కనబర్చారు. ఆయన నేరుగా ప్రజలను కలుసుకునే వీలు లేకుండా తన వైఖరిని దృడపర్చుకున్నారు. అందుకే ప్రజలు ఆయనను కలవడానికి అవకాశం లేదు. ప్రజలను కలవు కుండా,నేతలతో చర్చించకుండా బలమైన నేతగా ఎక్కువ కాలం మనలేరని కూడా రుజువు చేసుకు న్నారు. గత పదేళ్ల ఆయన పాలనలో తనకు తానుగా నిర్మించుకున్న ఇనుపగోడల కారణంగా ప్రజల అవసరాలను గుర్తించలేక పోయారు. సమస్యలను ప్రస్తావిస్తే దాటవేతలు లేదా విమర్శలు ఎక్కువయ్యాయి. తెలంగాణ ఏర్పడ్డది మొదలు ప్రజల పక్షాలన నిలిచి పనులు చేసుకుంటూ పోతే ఇవాళ బిఆర్ఎస్ ఇంతగా ఇతర పార్టీలను విమర్శించాల్సిన అవసరం ఏర్పడేది కాదు. ప్రజలను పట్టించుకుని ఉంటే తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన నేతగా కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. కానీ దాదాపు పదేళ్ల పాటు భరించారు. లాభం లేదనుకుని తీర్పు ఇచ్చారు. దీనిని బిఆర్ఎస్ నేతలు అర్థం చేసుకోవడం లేదు. తమ

# నగరంలో పలుచోట్ల భారీ వర్షం

### అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



**హైదరాబాద్,సెప్టెంబర్ 24(అక్షరం న్యూస్)**
నగరంలో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. మియాపూర్, కొండాపూర్, మాదాపూర్, అమీర్‌పేట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఉప్పల్, తదితర ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఈదురు గాలుల తాకిడికి వివిధ ప్రాంతాల్లో విరిగిపడిన చెట్లను డీఆర్ఎఫ్ సిబ్బంది తొలగిస్తున్నారు. రోడ్లపై వర్షం నీరు చేరడంతో వాహనదారులు

## వరంగల్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ

### ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాల స్వాధీనానికి యత్నం
### మీడియా సమావేశంలో మంత్రి కొండా సురేఖ



# ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ టీమ్‌తో విచారణ

### ప్రభాకర్ రావు,శ్రవణ్ రావుకు రెడ్ కార్నర్ నోటీసులు
### మావోల ప్రభావం అంతంతమాత్రమేనన్న డిజిపి



**హైదరాబాద్,సెప్టెంబర్ 24(అక్షరం న్యూస్)**
ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ టీమ్‌తో విచారణ చేస్తున్నామని,కోర్టు పరిధిలో ఉన్నందున ఈ విషయంపై తాను కామెంట్ చేయలేనని డీజీపీ జితేందర్ అన్నారు. ట్యాపింగ్ కేసుపై మంగళవారం జితేందర్ మీడియాతో మాట్లాడారు. ట్యాపింగ్ కేసు కోర్టు పరిధిలో ఉన్నందున నేను కామెంట్ చేయలేను. ప్రభాకర్ రావు,శ్రవణ్ రావుకు రెడ్ కార్నర్ నోటీసు ఇవ్వడానికి కొంత సమయం పట్టింది.రెడ్ కార్నర్ నోటీసుల కోసం ఇంటర్ పోల్‌కి లేఖ రాశాం.సీబీఐకి రాగానే రెడ్ కార్నర్ నోటీస్ జారీ అవుతుందని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసును స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)



## కర్నాటక సిఎం సిద్ధరామయ్యకు హైకోర్టులో చుక్కెదురు

**బెంగుళూరు,సెప్టెంబర్ 24:**
కర్నాటక సీఎం సిద్ధరామయ్యకు.. హైకోర్టులో చుక్కెదురైంది. ముడా స్కామ్‌లో సీఎంను విచారించాలని గవర్నర్ థావర్ చాంద్ గెహ్లోట్ చేసిన నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సిద్దరామయ్య కోర్టును ఆశ్రయించారు.



## ఔటర్ దాటుతున్న హైడ్రా చర్యలు

### సమీప చెరువుల రక్షణకు ప్రణాళిక
### క్షేత్రస్థాయి పరిశీలనతో ఆక్రమణదారులకు దడ



**హైదరాబాద్,సెప్టెంబర్ 24 (అక్షరం న్యూస్)**
హైదరాబాద్‌తో పాటు నగరంతోపాటు నగరం చుట్టూ ఉన్న చెరువుల సంరక్షణపై హైడ్రా పక్కా ప్రణాళికను సిద్ధం చేస్తోంది. కొన్ని తటాకాల విషయంలో అధికారులు హద్దులు మార్చినట్లు, తప్పుడు పత్రాలు సృష్టించినట్లు హైడ్రా విచారణలో తేలింది. వాటిని చట్టపరంగా ఎదుర్కొనేందుకు కమిషనర్ రంగనాథ్ కేంద్ర ప్రభుత్వ సంస్థ సాయం తీసుకోబోతున్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఎన్ఆర్ఎస్సీ నుంచి 45 ఏళ్ల నాటి ఉపగ్రహ చిత్రాలను సేకరించేందుకు సిద్ధమయ్యారు. హైడ్రా, ఎన్ఆర్ఎస్సీ మధ్య త్వరలో ఒప్పందం జరగనుంది. ఇప్పుడు వెనకడుగు వేస్తే.. నగరంలో మిగిలిన అరకొర చెరువులు కూడా కబ్జా అవుతాయని,

## బ్యాంకింగ్ ఫైనాన్స్ ఇన్సురెన్స్ రంగంలో ఉద్యోగాలు

### బీఎఫ్ఎస్ఐ నైపుణ్య శిక్షణను అందించే వినూత్న కార్యక్రమం నేడు ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి



## మూసీ నిర్వాసితులకు
# డబుల్ ఇళ్లు

మూసీ బఫర్ జోన్‌లో నివసించే వ్యక్తులు, నిర్మాణాలకు పరిహారం చెల్లించనున్నారు. ఈ క్రమంలో చెరువులు, నాలాల ఆక్రమణల తొలగింపుపై సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, మెట్రో రైలుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఆక్రమిత చెరువులు, నాలాలతోపాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించే పేదల వివరాలు సేకరించాలని, వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు లేదా ప్రత్యామ్నాయం చూపించాలని ఆదేశించారు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలకు గురి కాకుండా పర్యవేక్షించేందుకు చెరువుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మూసీ ఒడ్డున కూల్చివేతలకు ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ షురూ చేసింది. యాక్షన్ ప్లాన్ పై సమీక్షలో ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి పలువురు అధికారులు భేటీ అయ్యారు. మూసీపై 13వేల అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. మూసీ నివాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. మూసీని ఆక్రమించి ఉన్న నిర్మాణాల తొలగింపు బాధ్యత హైడ్రాకు అప్పగించింది. ఈ క్రమంలో.. కూల్చివేతల సందర్భంగా నివాసితులు నుంచి వ్యతిరేకత రాకుండా ముందస్తు కార్యాచరణ చేపట్టింది అధికార యంత్రాంగం. ప్రభుత్వం పూర్తి స్థాయి భరోసా కల్పించిన తర్వాత.. హైడ్రా బుల్డోజర్లు రంగంలోకి దిగనున్నాయి. కాగా.. నగరంలో అక్రమ కట్టడాల కూల్చివేతలే లక్ష్యంగా హైడ్రా దూసుకెళ్తోంది. ఇప్పటికే పలుచోట్ల అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది.

# ప్రజలకు అందుబాటులో ఉండని నేత కేసీఆర్

పదేళ్ల కాలంలో అంతా బ్రహ్మాండంగా చేశామని డప్పు కొట్టుకుంటున్నారు. అందుకే అదేపనిగా విమర్శల ద్వారా ప్రజల్లో ఉండాలని చూస్తున్నారు. వీరు గతంలోనే ప్రజలకు దగ్గరగా ఉంటే ఆ పార్టీని ప్రజలు విస్మరించేవారూ కాదు. కానీ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఇంకా కాంగ్రెస్,టిడిపి, బిజెపిలను తిడుతూ, సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ పోతే ఓట్లు రాలే పరిస్థితి ఇప్పుడు కూడా లేదు. ఆరుదశాబ్దాల వివక్ష కారణంగా దెబ్బతిన్న తెలంగాణ ప్రాంతానికి నూతన దిశానిర్దేశం చేయడానికి, చరిత్రలో ఒక విశిష్ట నాయకుడిగా నిలవడానికి వచ్చిన అవకాశాలను కెసిఆర్ తనకు తానుగా చేజార్చుకున్నారు. ఎందరో బలిదానాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించినా, ఆ విజయం తనదేనని కెసిఆర్ అన్నా ఎవరుకూడా పెద్దగా అభ్యంతరం చెప్పలేదు. ఒక ఆశయం కోసం సుదీర్ఘపోరాటం జరిపి, దాని విజయాన్ని ప్రజలంతా కెసిఆర్ చేతిలో పెట్టారు. అయితే కెసిఆర్ సిఎం అయ్యాక అధికారాన్ని సంఖ్యాబలాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రజలకు పింఛన్లు, తాయిలాలు ఇస్తూ సాదాసీదా నాయకుడిగా మిగిలిపోయారు. ప్రజలు ఇలాంటి పందారాలను కోరుకోలేదు. పనులు చేయాలని చూశారు. హామీలను అమలు చేసి కొత్త తెలంగాణకు తెరతీయాలని చూశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం ఆయన కులవృత్తులకు ఆర్థిక సాయం అందించినా అది ఓట్ల కోసం చేస్తున్న ప్రయత్నంగా నిరూపితమయ్యింది. ఓటుకునోటు పథకాలు అమలవు తున్నాయన్న భావన ప్రజల్లో ఏర్పడింది. చెరువుల పూడికతీత అంతా ఆర్భాటపు ప్రచారంగా సాగింది. మిషన్ భగీరథ కూడా అంతే. ఇలాంటి వాటి ద్వారా లబ్ది పొందాలనుకున్నప్పుడు పటిష్టంగా కార్యక్రమాలు అము చేసి ఉంటే బాగుండేది. అవేవీ చేయకుండా కేవలం కేంద్రాన్ని,ఎదుటి వారిని తిట్టడం ఇప్పుడు రాజకీయ ప్రచారంగా మారింది. విమర్శలతో ఒనగూరే ప్రయోజనం సున్నా బిఆర్ఎస్ నేతలు తెలుసుకోవాలి. సమస్యలను గుర్తించి ముందుకు సాగాలి. కెసిఆర్ కూడా ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావాలి. తమ హయాంలో జరిగిన తప్పులను గుర్తించి చర్చించాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు.

## ములుగు మున్సిపల్ బిల్లును
# ఆమోదించండి

**హైదరాబాద్,సెప్టెంబర్ 24(అక్షరం న్యూస్)**

ములుగు మున్సిపాలిటీ బిల్లును తక్షణం ఆమోదించాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రి సీతక్క కోరారు. గత ప్రభుత్వ హయాంలోనే దీనిని మున్సిపాలిటీగా చేశారని గుర్తు చేశారు. ఈ మేరకు మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో మంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మారుస్తూ 2022లో అసెంబ్లీ పాస్ చేసిన బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని గవర్నర్‌కు సీతక్క వినతి పత్రం సమర్పించారు. సాంకేతికపరమైన చిక్కులతో ములుగు మున్సిపాలిటీ బిల్లు ఇంతకాలం పెండింగ్‌లోనే ఉండిపోయిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వ తప్పిదాలతో మున్సిపాలిటీకి ములుగు నోచుకోని పరిస్థితి. తెలంగాణ మున్సిపల్ చట్ట సవరణ బిల్లులోనే ములుగు మున్సిపాలిటీ అంశాన్ని గత ప్రభుత్వం చేర్చింది. అదే బిల్లులో జీహెచ్ఎంసీ చట్టానికి సవరణలు ప్రతిపాదించింది గత సర్కార్. దీంతో ములుగు మున్సిపాలిటీ బిల్లు గందరగోళంగా మారిపోయింది. సభ్యుల గందరగోళం నడుమ 2022లో బిల్లును అప్పటి ప్రభుత్వం పాస్ చేసింది. అయితే న్యాయపరమైన, సాంకేతికపరమైన అంశాల నేపథ్యంలో బిల్లును గత గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్ రాష్ట్రపతి ఆమోదానికి పంపించారు. దీంతో ములుగు మున్సిపాలిటీ బిల్లు పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఈ క్రమంలో బిల్లు వివరాలు గవర్నర్‌కు అందజేసిన మంత్రి సీతక్క.. ములుగుకు మున్సిపాలిటీ హోదా కల్పించే బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని విజ్ఞప్తి చేశారు.

## వరంగల్‌లో అండర్ గ్రౌండ్
# డ్రైనేజీ వ్యవస్థ

వరంగల్,సెప్టెంబర్ 24(అక్షరం న్యూస్): హైదరాబాద్ తరువాత వరంగల్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి పెట్టారని మంత్రి కొండా సురేఖా తెలిపారు. వరంగల్‌లో మంత్రి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు కౌన్సిల్లో తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. విపక్ష కార్పొరేటర్లకు కూడా నిధులు అందరితో సమానంగా కౌన్సిల్లో మాట్లాడడానికి సమయం కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. నగరంలో ఆక్రమణలకు గురైనా ప్రభుత్వ స్థలాలను గుర్తించి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకునే విధంగా తీర్మానం చేశారని మంత్రి కొండా సురేఖా

తెలిపారు. వరంగల్ నగరంలో అన్ని చెరువులపై అభివృద్ధి దిశగా తీర్మాణం చేశామన్నారు. మరోవైపు.. నయీంనగర్ నాల బ్రిడ్జితో ముంపు ప్రాంతవాసుల కష్టాలు తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని మంత్రి చెప్పారు. అలాగే.. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి తీర్మానం చేసుకున్నామని తెలిపారు. కాళోజీ కళా క్షేత్రంపై గత ప్రభుత్వం చిన్న చూపు చూసింది.. ముఖ్యమంత్రి రేవంత్ చొరవతో ప్రత్యేక ఫండ్స్ తీసుకొచ్చామని మంత్రి కొండా సురేఖా తెలిపారు. అంతేకాకుండా.. వర్షా కాలంలో ప్రబలుతున్న రోగాలపై ప్రత్యేక టీం ఏర్పాటు చేసాం.. విద్య, వైద్యం, అభివృద్ధి సంక్షేమాలపై రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ముందు కెళు తున్నామని అన్నారు. గత పాలకుల విమర్శలు తాము పట్టించుకోమని.. తమ పని తాము చేసుకుంటూ పోతున్నామని మంత్రి చెప్పారు. లక్షల కోట్లు మింగిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. తమకు అప్పుల కుప్పతో ప్రభుత్వాన్ని కాంగ్రెస్ చేతిలో పెట్టిందని పేర్కొన్నారు. ఇదే కాకుండా.. ప్రతి నెలా ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలను సకాలంలో ఇస్తున్నాం.. ఎక్కడా తగ్గకుండా ప్రతిచోట సంక్షేమ పథకాలను జనాలకు అందిస్తున్నాం.. గత ప్రభుత్వంలో గుట్టలు గుట్టలుగా ఉన్న సీఎం హెల్త్ రిలీఫ్ ఫండ్ తమ ప్రభుత్వంలో క్లియర్ చేస్తున్నామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవడం.. దాచుకోవడమే తప్ప ఏమీ చేయలేదని మంత్రి విమర్శించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ టీమ్‌తో విచారణ

దర్యాప్తు చేస్తోందని తెలిపారు. హైదరాబాద్ సీపీ, వెస్ట్ జోన్ డీసీపీ విచారణ చేస్తున్నారన్నారు. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులను విదేశాల నుండి ఇండియా తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు రావులకు రెడ్ కార్నర్ నోటీసు ఇష్యూ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రెడ్ కార్నర్ నోటీస్ ప్రస్తుతం సీబీఐ వద్ద ప్రాసెసింగ్‌లో ఉందన్నారు. రెడ్ కార్నర్ నోటీస్ అనేది చాలా పెద్ద ప్రొసీజర్ అని, ఇంటర్నేషనల్ ఏజెన్సీలతో కలిసి పనిచేయాల్సి ఉంటుందన్న డీజీపీ.. నిందితులకు రెడ్ కార్నర్ నోటీస్ ఇష్యూ చేసేందుకు ఇంకా కొంత సమయం పడుతోందని తెలిపారు. కాగా, గత బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారస్తులు, బిల్డర్లు, సెలబ్రెటీల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్న ఆరోపణలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోన్న విషయం తెలిసిందే. రాష్ట్ర రాజకీయాలను కుదిపేసిన ఈ కేసును సిట్ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో కీలక నిందితులను ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారు.నగరంలో ఇటీవల గణెళిష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబి ఉత్సవాలు విజయవంతంగా పూర్తిచేశామని డీజీపీ జితేందర్ తెలిపారు. పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు, శుభాకాంక్షలు చెప్పారు. నిమజ్జనం కోసం అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేశాయన్నారు.ట్రైనీ ఎస్సైలు , కానిస్టేబుళ్లు 12వేల మంది సిబ్బంది పాల్గొన్నారని చెప్పారు. గణెళిష్ ఉత్సవాల్లో డీజేల ఏర్పాటు, శబ్ద కాలుష్యం కొంత నగర వాసులను ఇబ్బంది పెట్టిందన్నారు. డీజేల విషయంలో త్వరలో మార్గదర్శకాలు విడుదలచేస్తామని చెప్పారు. వినికిడి సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నందున జాగ్రత్త వహించాలని డీజీపీ సూచించారు. ఇక, తెలంగాణ చుట్టుపక్క రాష్ట్రాల్లో మావోయిస్టు ప్రాబల్యం ఉందని.. నక్సల్స్ కట్టడికి పూర్తి ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు.

# డంపింగ్ యార్డ్ పై జిల్లా మంత్రులు స్పందించాలి...

## అసెంబ్లీ ఎన్నికలు సందర్భంగా డంపింగ్ యార్డ్ తరలిస్తామని ఇచ్చిన హామీను అమలు పరచాలి... వై విక్రమ్

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 24 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నగరంలో నడి సెంటర్ లో ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా వున్న రాపర్తి నగర్ డంపింగ్ యార్డ్ ను తక్షణమే తరలించడానికి ఖమ్మం, పాలేరు మంత్రులు వేగంగా స్పందించాలి అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కార్పొరేషన్ అధికారి ఎన్. శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు సందర్భంగా డంపింగ్ యార్డ్ తరలిస్తామని హామీ ఇచ్చిన మంత్రులు అందుకు తగిన చొరవ చూపించి ప్రజలు అనారోగ్యం గురి కాకుండా చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా రాపర్తి నగర్, దానవాయిగూడెం ఏరియా 30 వేల ప్రజలు డంపింగ్ యార్డ్ దుర్వాసన ఫలితంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే చలి కాలంలో డంపింగ్ యార్డ్ పొగ ఫలితంగా ఉపిరితిత్తులోకి కాల్చిన చెత్త పొగ పీల్చడం వల్ల తీవ్ర అనారోగ్యానికి గురి అవుతారు అని తెలిపారు. గతంలో చాలా సందర్భాల్లో పలువురు హాస్పిటల్ కు వెళ్లి చికిత్స తీసుకున్నారు అని పేర్కొన్నారు. ఈ సమస్యపై శాస్త్రీయంగా పరిశీలన చేసి నగరానికి దూరంగా డంపింగ్ యార్డ్ మార్చాలని డిమాండ్ చేశారు. అవసరమైతే చెత్త తరలింపుకు ట్రాక్టర్ లకు డీజిల్ ఛార్జీలు పెంచి నగరానికి దూరంగా డంపింగ్ యార్డ్ మార్చాలని డిమాండ్ చేశారు. ప్రతి సందర్భంలోనూ వివిధ పార్టీలు ఆందోళన చేసే తరుణంలో అధికారులు రావడం హామీలు ఇవ్వడం తప్ప ఈ సమస్యపై శాశ్వత పరిష్కారం చేయడం లేదు అని ఆరోపించారు.



డంపింగ్ యార్డ్ ఖమ్మం, పాలేరు డివిజన్ పరిధిలో వుంది అని వెంటనే ఇద్దరు మంత్రులు సమన్వయంతో ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే రాబోయే కాలంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వై విక్రమ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు సిహెచ్ భద్రం , పగడాల నాగేశ్వరరావు, కోయ రమేష్, నాగరాజు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్మించాలి

**మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు**

**భద్రాచలం కు ఆనుకొని ఉన్న ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలి**

ఎమ్మెల్యే కాలనీ శాఖ 8వ మహాసభలో తీర్మాణ%శీ

%భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 24 /అక్షరం న్యూస్ : స్థానికంగా ప్రజా సమస్యలు గుర్తించి ప్రజా పోరాటాలు నిర్మించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబురావు అన్నారు. ఎమ్మెల్యే కాలనీ సిపిఎం శాఖ 8వ మహాసభ కుంజ మంగమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నూతన ఆర్థిక విధానాలు ఫలితంగా ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని, రోజురోజుకీ పేదరికంలోకి నెట్టబడుతున్నారని అన్నారు. పేద ప్రజలకు కనీసం కనీస సౌకర్యాలు కూడా అందని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలు, ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలో భద్రాచలం కు అనుకుని ఉన్న ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలని, ఎమ్మెల్యే కాలనీలో అంగనవాడి సెంటర్ కు పక్కాభవనం మంజూరు చేసి నిర్మించాలని, ట్రైన్లు సిసి రోడ్లు వేయాలని, కరెంటు పోసి కొత్తవి ఏర్పాటు చేయాలని తీర్మానించడం జరిగింది. మహాసభకు ముందు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకట రామారావు, నాదెళ్ల లీలావతి, పి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు ఎం వి ప్రసాద్ రావు, డి సీతాలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు ఎంవిఎస్ నారాయణ, ముంద్రు ఝాన్సీ, కనక శ్రీ, హైమావతి, సత్యవతి, రుక్మిణి, దేవి, మంగమ్మ, రామిరెడ్డి, గొడ్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.




# నగరంలో పలుచోట్ల భారీ వర్షం

సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి జిల్లాల్లో కాసేపట్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని తెలిపింది.

రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం గంటకు 40 నుంచి 50 కి.మీ, గురువారం 30 నుంచి 40 కి.మీ వేగంతో అక్కడక్కడ గాలులు వీచే అవకాశం ఉందని ప్రకటించింది. మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఉత్తరాంధ్ర- దక్షిణ ఒడిశా తీరం వద్ద పశ్చిమ మధ్య బంగాళాఖాతం దాని పరిసర వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని పేర్కొంది.ఇబ్బంది పడ్డారు. ఐటీ కారిడార్, బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. అవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని జీహెచ్ఎంసీ అధికారులు సూచించారు. అత్యవసర సేవల కోసం 040-21111111, 9000113667 సంప్రదించాలని తెలిపారు. అలాగే హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించింది.

## కూలీలపై పిడుగుపాటు..ఇద్దరు మృతి

భద్రాచలం,సెప్టెంబర్ 24: రెక్కాడితే గాని డొక్కాడని కూలీలపై ప్రకృతి కన్నెర్ర జేసింది. రోజువారి కూలీ పని చేసుకొని జీవించే బడుగులపై పిడుగుపడి వారి జీవితాల్లో తీరని శోకాన్ని మిగిల్చింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పిడుగుపడి ఇద్దరు కూలీలు మృతి చెందగా, మరో ఆరుగురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జగ్గారంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కూలీలు వ్యవసాయ పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా ఇంతలోనే పిడుగు రూపంలో మృత్యువు ముంచుకొచ్చింది. పిడుగుపాటుకు గర్రై ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఆరుగురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఒకేసారి ఇద్దరు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కర్నాటక సిఎం సిద్దరామయ్యకు
# హైకోర్టులో చుక్కెదురు

జస్టిస్ ఎం నాగప్రసన్న నేతృత్వంలోని బెంచ్ ఈ కేసులో తీర్పును ఇచ్చింది. గవర్నర్ గెహ్లాట్ వ్యక్తిగత నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నదని, ఆయన పూర్తిగా మెదడు పెట్టి ఈ నిర్ణయం తీసుకున్నట్లు జస్టిస్ నాగప్రసన్న తెలిపారు. అందుకే సీఎంను ప్రాసిక్యూట్ చేయాలని గవర్నర్ తీసుకున్న నిర్ణయంలో ఎటువంటి లోపం లేదని హైకోర్టు తెలిపింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో సుమారు 14 సైట్లను అక్రమ రీతిలో సీఎం సిద్దరామయ్య భార్యకు అప్పగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ కేసులో సీఎం సిద్దును విచారించాలని గవర్న్ గెహ్లాట్ ఆదేశాలు ఇచ్చారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ ప్రకారం, భారతీయ నాగరిక సురక్షా సంహితలోని సెక్షన్ 218 ప్రకారం.. సీఎంను విచారించే అవకాశాలు ఉన్నట్లు గవర్నర్ తన ఆదేశాల్లో తెలిపారు. సిద్దరామయ్య తరపున ప్రముఖ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ, ప్రొఫసర్ రవివర్మ కుమార్ వాదించారు. ఇక గవర్నర్ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అడ్వకేట్ జనరల్ శశి కిరణ్ షెట్టి తమ వాదనలు వినిపించారు.

## బ్యాంకింగ్ ఫైనాన్స్ ఇన్సురెన్స్ రంగంలో
# ఉద్యోగాలు

**హైదరాబాద్,సెప్టెంబర్ 24(అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో ఈ ఏడాది డిగ్రీ, ఇంజనీరింగ్ లో చేరిన విద్యార్థులకు బ్యాంకింగ్ ఫైనాన్స్ ఇన్సురెన్స్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. రెగ్యులర్ డిగ్రీతో పాటు మినీ డిగ్రీ కోర్సుగా బీఎఫ్ఎస్ఐ నైపుణ్య శిక్షణను అందించే వినూత్న కార్యక్రమాన్ని ఈ నెల 25న బుధవారం ప్రారంభిస్తోంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ కార్యక్రమాన్ని ఆవిష్కరిస్తారు. ఉన్నత విద్యామండలి గుర్తించిన 18 ఇంజనీరింగ్ కాలేజీలు, 20 డిగ్రీ కాలేజీల్లో చదువుతున్న 10 వేల మంది విద్యార్థులకు ఈ శిక్షణను అందించనుంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మేలు జరిగేలా ఈ కాలేజీలను ఎంపిక చేసింది. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక జాబ్ డిమాండ్ ఉన్న బీఎఫ్ఎస్ఐ సంస్థలకు అవసరమైన నిపుణులను తీర్చిదిద్దేందుకు ఈ కోర్సు ఉపయోగపడుతోంది. అత్యంత ఖరీదైన ఈ కోర్సును డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉచితంగా అందించనుండటం విశేషం. ఈ ప్రోగ్రాంలో భాగంగా శిక్షణ తీసుకోనున్న 10 వేల మంది విద్యార్థుల వివరాలతో రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రత్యేక పోర్టల్ రూపొందిస్తోంది. విద్యార్థుల బయోడేటాతో పాటు చదువుతున్న కాలేజీ, వారి విద్యార్హతలు, సాంకేతిక కోర్సుల అనుభవం వివరాలన్నీ అక్కడ పొందుపరుస్తారు. బీఎఫ్ఎస్ఐ రంగంలో పేరొందిన కంపెనీలు తమకు అవసరమైన ఉద్యోగులను ఎంపిక చేసుకునేందుకు ఈ పోర్టల్ వారధిగా పని చేస్తుంది. బీఎఫ్ఎస్ఐ కంపెనీలు ఈ పోర్టల్లో ఉన్న విద్యార్థులతో నేరుగా వీడియో కాల్ ద్వారా ఇంటర్వ్యూ చేసే వీలుంటుంది. దీంతో డిగ్రీ, ఇంజనీరింగ్ లో చేరిన విద్యార్థులకు చదువుతో పాటు ఉద్యోగ భరోసాకు ప్రభుత్వం కొత్త బాటలు వేసింది. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సహకారంతో బీఎఫ్ఎస్ఐ కన్సార్టియం మినీ డిగ్రీ కోర్సుకు అవసరమైన సిలబస్ రూపొందించింది. ప్రభుత్వంపై ఆర్థిక భారం లేకుండా సీఎస్ఆర్ నిధులను సమీకరించి మూడేండ్ల పాటు ఈ శిక్షణను అందించేలా మంత్రి శ్రీధర్?బాబు బీఎఫ్ఎస్ఐ సంస్థల ప్రతినిధులతో పలుమార్లు సంప్రదింపులు జరిపారు. ఇఖిజఎఖఖఖ అనే సంస్థ ఈ ప్రోగ్రాంకు రూ.2.50 కోట్లు అందించేందుకు ముందుకు వచ్చింది. విద్యార్థులకు ఉపాధి కల్పించేలా జీసీసీలకు, ప్రభుత్వానికి అనుసంధాన కర్తగా ఉండటంతో పాటు సీఎస్ఆర్ నిధులను సమీకరించనుంది.

## ఔటర్ దాటుతున్న
# హైడ్రా చర్యలు



యుద్ధప్రాతిపదికన వాటిని రక్షించాల్సిన అవసరం ఉందని హైడ్రా భావిస్తోంది. లక్ష్యం నెరవేరే వరకు వెనకడుగు ఉండదని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.

సరైన ఆధారాలతో కూల్చివేతలు చేపట్టినప్పుడే పనులు లక్ష్యం ప్రకారం కొనసాగుతాయని హైడ్రా భావిస్తోంది. అందులో భాగంగా ఇటీవల కమిషనర్ రంగనాథ్ బాలానగర్‌లోని ఎన్ఆర్ఎస్సీ కేంద్రాన్ని సందర్శించారు. శాస్త్రవేత్తలతో హైడ్రా కార్యక్రమాలను పంచుకున్నారు. చెరువుల రక్షణకు సాయం కావాలని అడిగారు. అధికారికంగా చెరువుల హద్దులను నిర్ణయించి, స్పష్టమైన పటాలను ఇవ్వాలని కోరారు. కొందరు అధికారులు ఎఫ్‌టీఎల్ హద్దులను మార్చినట్లు తెలుస్తోంది. అలాంటి సందర్భాల్లో ఎన్ఆర్ఎస్సీ పటాలు ఉపయోగపడతాయి. అధికారికంగా వాటిని కొనుగోలు చేస్తామని, త్వరగా ఏర్పాటు చేయాలని శాస్త్రవేత్తలను కోరాం అని రంగనాథ్ వివరించారు. ఎన్ఆర్ఎస్సీ సంస్థ ఇప్పటికే హైడ్రా అభ్యర్థన మేరకు 56 చెరువుల పటాలను అందజేసింది. 1979-2023 ఏళ్ల మధ్య చెరువులు ఏ విధంగా ఆక్రమణకు గురయ్యాయో చిత్రాలతో సహా వివరించింది. అనేక తటాకాలు కొన్ని రోజుల్లో కనుమరుగవుతాయని చెప్పడమే వాటి ఉద్దేశం. ఆయా పటాలను మరింత పక్కాగా రూపొందించి, హద్దులను నిర్ణయించాలని తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశోధన సంస్థను కోరడం గమనార్హం. ఈ క్రమంలో ఉపగ్రహ చిత్రాల ఆధారంగా గతంలో ఉన్న చెరువులు నాలాలు గుర్తించి త్వరగా చర్యలు చేపట్టబోతున్నారు. ఈ క్రమంలో చెరువుల రక్షణపై మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోబోతున్నారు.

# కార్మికోద్యమ అగ్రనేత,పేదల పక్షపాతి ముక్తార్ పాష...

**విప్లవోద్యమ బాటలో పాష సదా జీవించే ఉంటారు...**

**విప్లవకారుల ఐక్యతే పాషన్నకు నిజమైన నివాళి...**

**సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ ప్రధాన కార్యదర్శి ఎస్. వి...**





**మహబూబాబాద్ /బయ్యారం /సెప్టెంబర్24/అక్షరం న్యూస్...**

సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు,ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్కే ముక్తార్ పాష మరణించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నదని, కామ్రేడ్ పాష కార్మిక ఉద్యమంలో అగ్రస్థాయి నాయకు డని ,ఆదివాసి,దళిత,మైనారిటీ,పేద ప్రజల పక్షపాతి అని, ఆయన మరణం విప్లవ ఉద్యమాలకు తీరని లోటని, ఆయన జీవితం అందరికీ ఎంతో ఆదర్శనీయ మైనదని సిపిఐ(ఎం-ఎల్)న్యూడె మోక్రసీ కేంద్ర కమిటీ ప్రధానకార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు. దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న బ్రాహ్మణీయ,హిందుత్వ ఫాసిస్టు విధానాలు,కార్మిక వ్యతిరేక, ప్రజావ్యతిరేక విధానాల నేపథ్యంలో ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన సందర్భంలో పాష లేని లోటు స్పష్టం గా కనిపిస్తుందని ఆయన అన్నారు.భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ ప్రధాన కార్య దర్శి,సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ కేంద్రకమిటీ సభ్యులు ఎస్కే ముక్తార్ పాష నాలుగో వర్ధంతి సభ మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక గడ్డం వెంకటరామయ్య విజ్ఞాన కేంద్రంలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సాధినేని మాట్లాడుతూ, ముక్తార్ పాష ఏజెన్సీ ప్రాంతమైన గుండాల లో జన్మించి విద్యాభ్యాసం కోసం ఇల్లందుకు చేరాడని, ఇల్లందులో చదువుతున్న సమయంలో పెంకు ఫ్యాక్టరీలలో కార్మికుల దుర్భర దారిద్ర పరిస్థితులను చూసి చలించి పోయాడని, చదువును మధ్యలోనే వదిలేసి పెంకు కార్మికులకు టైల్స్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసి ఐఎఫ్టియు నాయకుడుగా మారాడని ఆయన వివరించారు. నాటి నుండి 2020లో చనిపోయే వరకు పెంకు కార్మికుల కోసం, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించాడని, ఆదివాసి గిరిజన పేద ప్రజల పోరాటాలను ఎన్నింటినో నిర్మించాడని ఆయన అన్నారు. విప్లవకారులలో చీలికప్రజలకు, ప్రజా ఉద్యమాలకు తీరని నష్టాన్ని తెచ్చిపడుతుందని గుర్తించి విప్లవ పార్టీల ఐక్యత కోసం ఎంతగానో కృషిచేశాడని, ఈ క్రమంలోనే 2020 సెప్టెంబరులో నాలుగు విప్లవ పార్టీల ఐక్యత చర్చలకు వెళ్లిన పాష కరోనాకు గురయ్యాడని ఆయన తెలిపారు. పాషన్నను అనేక విధాలుగా వేధించి సాధించి ఇబ్బందులకు గురిచేసిన వాళ్లు ఆయన మరణాంతరం కనీసం స్థూపాన్ని కూడా నిర్మించేందుకు పూనుకోని వారు ఆయన పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేసుకొని స్వార్థానికి వాడుకున్న వారు ముక్తార్ పాషకు వారసులం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. విప్లవకారుల ఐక్యతకోసం అవిశ్రాంతంగా కృషి చేసి ప్రజా ఉద్యమాలకు అంకితమై జీవితాంతం కృషిచేసిన పాషన్నకు వారసులంటే నిస్వార్ధ%శీ%గా నిలిచి ప్రతిఘటన పోరాటాలు అంకితం కావడమేనని, విప్లవకారుల ఐక్యతతోనే అది సాధ్యమని వివరిస్తూ అందుకు కృషి చేయడమే ఆయనకు నిజమైన వారసులుగా గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం- ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయ కులు కే.గోవర్ధన్ ప్రసంగిస్తూ, ముక్తార్ పాష విప్లవో ఉద్యమానికి నిజమైన అంకితమైన నాయకుడని ఆయన జీవితాంతం ఆదివాసి ప్రజా ఉద్యమాలకు పీడత ప్రజల ఉద్యమాలకు కార్మిక ఉద్యమ నిర్మాణాలకు తీవ్రంగా కృషి చేశాడని ఆయన అనుభవం ఆయన శ్రమ వరంగల్,ఖమ్మం ఏరియా పరిధిలో అమోఘంగా ఉందని అన్నారు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆదివాసి వ్యతిరేక విధానాలకు తగిన పోరాటాలను నిర్మించడానికి పాఠశాల లాంటి నాయకుడు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, ఐఎఫ్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. సీతారామయ్య,పార్టీ నాయ కులు గుజ్జు దేవేందర్, శివారపు శ్రీధర్,ఊకే పద్మ,ఎడంపాక శ్రీశైలం,మాదంశెట్టి నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. పాషా స్మారక స్తూపానికి శంకుస్థాపన అమరుడు ముఖ్తార్ పాషా స్మారక స్తూప నిర్మాణానికి మహబూబాబాద్ ఇల్లందు హైవే పక్కన కొత్తపేట మాధురి టైల్స్ సమీపంలో పార్టీ కేంద్ర నాయకులు యస్ వెంకటేశ్వరరావు, కే గోవర్ధన్,ఆవునూరి మధు, టైల్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జే. సీతారామయ్య, ఏపూరి వీరభద్రంలు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా బయ్యారం నుండి కొత్తపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు భూర్కావెంకటయ్య,ఆగబోయిన నర్సక్క,నేతకాని రాకేశ్,రామగిరిబిక్షం,పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ల రమేష్,పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు బోనగిరి మధు, తుడుం వీరభద్రం,ఏపూరి వీరభద్రం,బానోత్ నరసింహ,గంగారపు భిక్షం,మేక పోతుల నాగేశ్వరరావు,మాదారపు నాగరాజు,గౌని భద్రయ్య,పసునూరి రాజమల్లు,యడ్ల మల్లయ్య,వజ్జ సమ్మక్క,శివ్వారపు శారదమ్మ,నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

సభలో అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తారాచంద్,చారి హరీష్, భద్రాద్రి జిల్లా అరుణోదయ కార్యదర్శి మెంతిని కొండలరావు తదితరులు పాషన్నను స్మరిస్తూ పాటలు పాడారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు

**కొడకండ్ల ఎస్సై చింత రాజు**

**కొడకండ్ల,సెప్టెంబర్24(అక్షరం న్యూస్):**

సోషల్ మీడి యాలో విద్వేషకర, రెచ్చగొట్టే,తప్పుడు వీడియోలు పోస్టులు పెట్టడం,షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం వద్దని,తప్పుడు ప్రచారాలు,రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై కొడకండ్ల పోలీసుల నిరంతరం నిఘా వుంటుందని, అలాంటి వారి పై చట్ట ప్రకారం కేసులుపెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని మంగళవారం రోజున కొడకండ్ల ఎస్సై చింత రాజు అన్నారు.అదేవిధంగా సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన చిత్రాలు,వీడియోలను పోస్ట్ చేయవద్దని,వ్యక్తిగత దూషణకు దిగడం,వార్నింగ్ ఇవ్వడం, అంతర్గత వివరాల గురించి అనవసర పోస్టులు,కామెంట్స్, సోషల్ మీడియాలో పెట్టవద్దని హెచ్చరించారు.సమాజంలోని వ్యక్తులపై,సంస్థలపై గాని తప్పుడు, రెచ్చగొట్టే ఆరోపణలు చేసినా, అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సప్, ఫేస్బుక్,ట్విట్టర్,ఇన్స్టాగ్రాం,టెలిగ్రామ్,యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకోని తప్పుడు,విద్వేషకర పోస్టులు చేస్తే తగిన చర్యలు తప్పవని అన్నారు.సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా అప్రమత్త తో వ్యవహరించాలని,లేదంటే తగిన పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు.ముఖ్యంగా యువత, వారి భవిష్యత్తు దృష్ట్యా సోషల్ మీడియాలో అనవసర పోస్టులు పెట్టవద్దని,సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను,వీడియోలను ఎడిట్ చేసి ఇతరుల మనోభావా లను కించపరిచే విధంగా లేదా రెండు గ్రూపుల లేదా వర్గాల మధ్య శాంతి భద్రతలకు సంబంధించిన సమస్య తలెత్తే విధంగా పోస్ట్ చేయవద్దని,గ్రూప్ అడ్మిన్ లు తమ గ్రూపులో గల మెంబర్ల వివరములు తెలిసి ఉండవలెనని మరియు వారు సోషల్ మీడియా నందు చేస్తున్న పోస్టులు,వీడియోలను నిత్యం గమనిస్తూ ఏదైనా తప్పుడు సమాచారం ఉంటే వారికి తెలియజేస్తూ అట్టి ఫోటోలను కానీ వీడియోలను కానీ వేరే గ్రూపులోకి ఫార్వర్డ్ చేయడం గాని షేర్ చేయడంగానే చేయవద్దని అన్నారు.



# ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం లక్ష్యాలను పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ప్రతి క్లస్టర్ పరిధిలో 30 ఎకరాల మేర ఆయిల్ పామ్ సాగు**

**-నవంబర్ నాటికి మరో 1500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తీరించాలి**

**-లాభదాయక పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి**

**-సన్న ధాన్యం కొనుగోలుపై వ్యవసాయ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి**

**-వ్యవసాయ శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ -24 అక్షరం న్యూస్**

మన పెద్దపల్లి జిల్లాకు కేటాయించిన ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వ్యవసాయ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లాలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలు, ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతులు, ఆయిల్ పామ్ సాగు విస్తరణ, డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు, ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు సన్నద్ధత మొదలగు అంశాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, వ్యవసాయ శాఖకు సంబంధించి పని తీరులో మన పెద్దపల్లి జిల్లా ఎప్పుడు రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం రైతు బీమా కు సంబంధించి కొన్ని కేసులు పెండింగ్ ఉన్నాయని, వీటిని వ్యవసాయ అధికారులు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మండల పరిధిలో రాబోయే యాసంగి సీజన్ కు అవసరమైన ఎరువులు, యూరియా స్టాక్ ఉందో లేదో పరిశీలించాలని అన్నారు. రైతు రుణమాఫీ కి సంబంధించి పెండింగ్ ఉన్న రైతుల కేసులను అధికారులు ప్రత్యక్షంగా పర్యవేక్షించి అర్హులకు రుణమాఫీ ఫలాలు చేరే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. క్రాప్ బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. మన జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభమైందని, ఆశించిన మేర ఆయిల్ పామ్ పంటల సాగు బదిలీ జరగడం లేదని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరానికి మన జిల్లాకు కేటాయించిన ఆయిల్ పామ్ సాగు లక్ష్యం పూర్తి చేసేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో కనీసం 30 ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగు విస్తరించాలని, ప్రతి క్లస్టర్ లో రైతులను గుర్తించి నిరంతరం ఫాలో అప్ చేస్తూ , ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులతో మాట్లాడించాలని, నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతుల నుంచి మొక్కల సబ్సిడీ డీడీ కట్టించాలని కలెక్టర్ తెలిపారు. డ్రిప్ ఏర్పాటుకు సంబంధించి పూర్తి స్థాయి సబ్సిడీ భరించేందుకు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ముందుకు వచ్చిందని, దీనిని వినియోగించుకొని రైతులు ఆయిల్ పామ్ సాగు మారేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ మొదటి రెండు వారాల్లో క్షేత్రస్థాయిలో రైతులను ఒప్పిస్తే యాసంగి సీజన్ లో పామాయిల్ ప్లాంటేషన్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్ద రైతుల వద్దకు వ్యవసాయ అధికారులు ప్రత్యేకంగా వెళ్లి ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలను వివరిస్తూ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

లాభదాయక పంటల దిశగా రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యంగా పనిచేస్తుందని కలెక్టర్ అన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు మొక్కల దగ్గర నుంచి డ్రిప్ ఇరిగేషన్, అంతర్ పంటల సాగు ప్రతి అంశంలో ప్రభుత్వం సహకరిస్తూ సబ్సిడీలు అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం వివిధ దశలలో అందిస్తున్న సబ్సిడీలు, ఆయిల్ పామ్ సాగు వల్ల 3 సంవత్సరాల తరువాత వచ్చే భారీ రాబడి తదితర అంశాలను రైతులకు వివరిస్తూ నవంబర్ నాటికి పెద్దపల్లి జిల్లాలో మరో 1500 ఎకరాలలో రాబోయే రబ్బీ సీజన్ లో ఆయిల్ పామ్ సాగు జరిగేలా వ్యవసాయ అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సన్నద్ధం కావాలని అన్నారు. సన్న ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని, దీనిపై వ్యవసాయ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు చేసేందుకు ప్రాణాలకు రూపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసీస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం.!

**కే రాజన్న సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి**

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 24 నుండి 30 వరకు ఫాసిస్టు వ్యతిరేక. వారోత్సవాలు జరపాలని పిలుపు మేరకు మంగళవారం ఎన్టీపీసీ ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోదక్ సమాజ్ 152.దినోత్సవం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కే రాజన్న మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే ఆనాడు సమాజంలో ఉన్న దురాచారాలను రూపుమాపటానికి అహర్నిశలు కృషి చేశారని అన్నారు.దేశంలో పాలక ప్రభుత్వాలు ప్రజల మధ్య కులాల పేరిట మతాల పేరిట సిచ్చు పెడుతున్నారని పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వ్యతిరేకంగా బ్రాహ్మణయ హిందుత్వ పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సభకు పార్టీ జిల్లా నాయకులు చిలుక శంకర్ అధ్యక్షత వహించగా నాస్తిక సంఘం రాష్ట్ర నాయకులు జీడి సారయ్య, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, పార్టీ జిల్లా నాయకులు ఈ నరేష్ , పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కే జ్యోతి,డివిజన్ నాయకులు బి బుచ్చన్న , ఎం కొమరయ్య, డి రాజేశం,ఎడ్ల రవికుమార్, ఆర్ రాయమల్లు,ఈ మంగ, ఐ సాంబయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## నూతన ఎస్సై ని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**కొడకండ్ల,సెప్టెంబర్24(అక్షరం న్యూస్):**

కొడకండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనంగా ఎస్సై బాధ్యతలు చేపట్టిన సిహెచ్.రాజు ను నర్సింగాపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంగళ వారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి శాల్వతో సన్మానం చేశారు.ముఖ్య అతిథులుగా బీసీ సెల్ అధ్యక్షులు వలబోజు రమేష్,నర్సింగాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు కప్పల రంగయ్య,గ్రామ పార్టీ ఉపా ధ్యక్షులు గుర్రం రమేష్,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ముత్యం వినోద్,మాజీ వార్డ్ నెంబర్లు ఎల్లా గౌడ్,శాపటి వీరన్న(రజిత),పనస అంతయ్య,పనస రాములు,కప్పల నాగయ్య,బూర్గు ఉప్పలయ్య, బూరుగు శ్రీనివాస్,లకిడి ఉపేందర్, మోడపల్లి యాకన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

## హెచ్ఎండిఏ నర్సరీలో దొంగల బీభత్సం



అక్షరంన్యూస్: జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి మల్కారంలోని హెచ్ఎండిఏ నర్సరీలో 22 వ తేదీ రాత్రి 12 గంటల సమయంలో రెండు జెసిబి లలోని బ్యాటరీలను దొంగిలించి, జెసిబిల అద్దాలను ధ్వంసం చేసి, జెసిబి లకు సంబంధించిన పరికరాలను దొంగిలించిన దుండగులు. దొంగిలించబడిన వాటి విలువ దాదాపుగా 50 వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపిన నర్సరీ నిర్వాహకులు. ఇట్టి విషయమై జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో నర్సరీ సూపర్వైజర్ ధన్నాజీ ఫిర్యాదు చేయగా, రెండు రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు అటు వైపున తొంగి చూడని పోలీసులు. హెచ్ఎండిఏ ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న వాహనాలకే రక్షణ లేకపోతే, సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.జవహర్ నగర్ పోలీసులు ఇప్పటికైనా స్పందించి తొందరగా దర్యాప్తు చేపట్టి మాకు న్యాయం చేయాలని, నర్సరీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు కోరుతున్నారు.

## పీఏసీ చైర్మన్ గాంధీ కి శుభాకాంక్షలు తెలిపిన గచ్చిబౌలి విలేజ్ వాసులు.




**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 24 అక్షరం ప్రతినిధి**

గచ్చిబౌలి విలేజ్ ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసిన శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి విలేజ్ వాసులు. ఈ కార్యక్రమంలో సయ్యద్ నయిమ్, యూసఫ్, అఫ్జల్, నదీమ్, గణేష్, విజయ్ సింగ్, ఫిరోజ్, జోష్, మొక్షిత్, ముకేష్ సింగ్, సయ్యద్ ఫహీం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సేవలందించాలి పెద్దపల్లి ఎమ్మెల్యే

**మర్యాదపూర్వకంగా కలిసిన వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం**



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 24 అక్షరం న్యూస్**

రైతులకు మెరుగైన సేవలు అందించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు ఇటీవల నూతనంగా నియమితులైన పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి మరియు నూతన డైరెక్టర్లు మంగళవారం రోజున ఉదయం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు తమపై నమ్మకంతో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గంలోకి నియమించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కృషి చేయాలని పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా నూతన పాలకవర్గం ఏర్పాట్లు చూసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో నూతన డైరెక్టర్లు ఆల్ల సుమన్ రెడ్డి పోత్కపల్లి ప్యాక్స్ చైర్మన్ కొమ్ము కరుణాకర్ సోమ చంద్రయ్య మడగోని శ్రీనివాస్ కొలిపాక కనకయ్య వేగోలపు పెద్ద రాజేశం పిట్టల కొమురయ్య ఎం.డి గౌస్ మియ గోపతి సదానందం కొల్లూరి రామచంద్రం తిప్పరపు ప్రభాకర్ సరోత్తం రెడ్డి ఎడ్ల మహేందర్ ప్రజాప్రతినిధులు రైతులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

## తహసిల్దార్‌కు రేషన్ డీలర్ల సన్మానం


**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 24 అక్షరం న్యూస్:**

మండల కేంద్రానికి ఇటీవల నూతనంగా తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన ఎండి వకీల్ ను మంగళవారం మండలంలోని రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు తాండ్ర సురేష్, ముదురుకోళ్ల సదానందం, రమణ బోయిన మహేష్, బుర్ర తిరుపతి, దాసి రాజేశం, గుల్ల రాజు, పెనుగొండ లక్ష్మణ్, గణేష్ పాల్గొన్నారు.



# సింగరేణి కి కెసిఆర్ చేసింది ఏమిటి ?

**-హామీలు ఇవ్వడం తప్ప అమలు జరిపాడా??**
**-30 వేల కోట్ల వసూలు చేయకుండా సింగరేణి దివాలా తీయించాడు .**
**-65 వేల ఉద్యోగాలను 40,000 కుదించాడు.**
**-10 కొత్తగనులు ప్రారంభిస్తున్నానని చెప్పి ఉన్న 8 గనులు మోయించాడు.**
**- గాంధీ భవన్ ప్రెస్స్ మీట్ లో - కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్**



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ గారు మాట్లాడుతూతెలంగాణ ఆవిర్భావం తర్వాత అనేక సభలు పెట్టి సింగరేణికి మేలు చేస్తానని నమ్మవలికిన కెసిఆర్, ఇచ్చిన అనేక హామీలను నిలుపు కోలేక పోయాడని విమర్శించారు.సింగరేణి సంస్థకు తెలంగాణ ట్రాన్స్ కో , జె న్ కో లు 30 వేల కోట్ల రూపాయల బకాయి పడితే వాటిని చెల్లించటం కోసం చొరవ చూపాల్సింది పోయి, దానిని అడ్డుకొని సింగరేణి నీ దివాలా తియించాడని ఆరోపించారు.30 వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నప్పటికీ కార్మికులకు జీతాలు ఇవ్వడానికి ప్రతినెల అప్పటి డైరెక్టర్ ఫైనాన్స్,ఇప్పటి చైర్మన్ శ్రీ బలరాం ప్రతినెల బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వచ్చిందని.ఆ దుస్థితికి కారణం కేసీఆర్ నిర్లక్ష్యం చేతకానితనమే నని ఎద్దేవా చేశారు.శ్రీరాంపూర్ లో 2018 సంవత్సరంలో ఆత్మీయ సమ్మేళనం అని పెద్ద మీటింగ్ పెట్టి, సింగరేణికి ఒక రోజు సెలవు ప్రకటించి, బస్సుల ద్వారా కార్మికుల ను రప్పించి, గొప్ప గొప్ప హామీలు ప్రకటించాడు .కానీ ఒకటి కూడా అమలు జరపలేదని ధ్వజమెత్తారు.కార్మికులకు 10 వేల కొత్త క్వార్టర్లు కడతానని ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన విషయం గుర్తు చేశారు .అంతే కాకుండా రామగుండంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తానని చెప్పి దానీ గురించి అసలు ఆలోచన చేయలేదనిపది కొత్త గనులను ప్రారంభిస్తానని వాటిలో భూగర్భగనులు కూడా ఉంటాయని ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి కొత్తగనులు ప్రారంభించకపోగా ఉన్న గనులు ఎనిమిదింటినీ మూయించాడని అన్నారు.65 వేల కార్మికుల సంఖ్యను 45000 కుదించాడుసింగరేణినీ అంతర్జాతీయ కంపెనీ చేయిస్తానని , సింగరేణి ద్వారా ఇండోనేషియాలో ఆస్ట్రేలియాలో బొగ్గు గనులు తవ్విస్తానని ప్రగల్భాడు పలికి ఒక్క ఇతర దేశంలో గనులు ప్రారంభించలేదని విమర్శించారు.కారుణ్య నియామకంలో కరోనా వల్ల మెడికల్ బోర్డు జరగకపోవడం వల్ల ,అనేకమంది వారసులకు వయసు బారు అయింది కాబట్టి వయోపరిమితి 35 నుంచి 40 ఏళ్ళకి పెంచాలని కార్మికులు మొత్తుకుంటే. అది చేస్తానని హామీ ఇచ్చిఆ మాట నిలుపు కొలేదని. కాంగ్రెస్ వచ్చిన నెలల వ్యవధిలో చేశామని చెప్పారు .కార్మికులు సరిహద్దులో సైనికులు లాంటి వారని, వారికి ఇన్కమ్ టాక్స్ నుంచి మినహాయింపు తెస్తానని చెప్పి అసెంబ్లీలో హడావిడి చేశాడు కానీ తర్వాత పట్టించుకున్న పాపాన పోలేదన్నారుఈ మాయమాటలను కార్మికులు నమ్మలేదు కాబట్టి కెసిఆర్ మోసాన్ని పసిగట్టి మొన్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు వారి కుటుంబ సభ్యులకు ఆయనకు గట్టిగా బుద్ధి చెప్పారని. అయినప్పటికీ ఆయన అనుచరగణం కార్మికులను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారని . అలాంటి పనులు మనుకోమని హితవు పలికారు .అంతే కాకుండాకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 30 రోజుల్లోనే వారసత్వ ఉద్యోగాలకు వయోపరిమితి 35 నుంచి 40 సంవత్సరాల పెంచుతూ నిర్ణయం తీసుకోవడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు.రామగుండంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి నిర్ణయం చేయటం జరిగింది అని .పెండింగ్లో ఉన్న 441 మంది డిపెండెంట్ లకు స్వయంగా ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఉపముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరిగిందని,ఇది కాక టిఆర్ఎస్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో కొన్ని ఉద్యోగ నియామక పరీక్షలో అక్రమాలు జరగా అటువంటి అక్రమాలు జరగకుండా ఉండేందుకు కంప్యూటర్ బేస్ టెస్ట్ ఆధారంగా 1580 మందిని ఉద్యోగాలకు తీసుకోవడం జరిగిందని., ప్రస్తుతం 500 అధికారుల ఉద్యోగాలు నింపి ఇంజనీరింగ్ విద్యార్థులకు నిరుద్యోగులకు ఆసరాగా ఉన్నామని అన్నారు.సింగరేణి విస్తరణ కోసం ప్రస్తుత థర్మల్ పవర్ ప్లాంట్ లో మరో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయటానికి టెండర్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని . బి పవర్ హౌస్ ఉన్న ప్రాంతంలో మరో 800 మెగా వాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి అంగీకరించడం జరిగిందని చెప్పారు.సింగరేణి సంస్థకు సుస్థిర ఆర్థిక పునాదులు కల్పించడం కోసం సోలార్ పవర్ ను విస్తరించడం జరుగుతుందని అన్నారు.సింగరేణి సంస్థను నెట్ జీరో ఎనర్జీ కంపెనీగా మార్చడం కోసం కంపెనీ వ్యాప్తంగా 450 మెగా వాట్స్ సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ఇది 2025 26 పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందని.సింగరేణి అంతర్జాతీయ స్థాయికి చేర్చడానికి ఈ ప్రభుత్వము కృతనిచ్చేయంతో ముందుకు పోతున్న తరుణంలో పనిగట్టుకొనికార్మికులను అనవసరంగా రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవద్దని హితవు చెప్తారు.

# తప్పుడు ఆరోపణలు చేసే సంఘ సభ్యులపై చర్యలు తీసుకోండి...!

**పద్మశాలి సంఘం సభ్యుడు రాపల్లి శ్రీధర్.**
**కుల బహిష్కరణ పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్న పద్మశాలి సంఘం అధ్యక్షుడు.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, సెప్టెంబర్ - 24 (అక్షరం న్యూస్):**
కుల సంఘ బహిష్కరణ పేరుతో బెదిరిస్తూ తన సభ్యత్వాన్ని తొలగిస్తామంటూ మానసికంగా కృంగిపోయేలా చేస్తున్న పద్మశాలి సంఘ అధ్యక్షులు అవధూత రజినీకాంత్ ప్రధాన కార్యదర్శి అంబాటి గంటాద్రి కోశాధికారి కోడం గణేష్ మరియు అతనికి సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పద్మశాలి సంఘం సభ్యుడు రాపల్లి శ్రీధర్ అన్నారు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కుల సంఘం నుండి బహిష్కరిస్తామంటూ బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి పద్మశాలి సంఘ సభ్యుడిగా ఉంటూ సంఘంలో అనేక పదవులు పొంది సంఘ అభివృద్ధికి కృషి చేస్తుంటే తన పై తప్పుడు ఆరోపణలు చేస్తూ నకిలీ లెటర్ ప్యాడ్లపై కుల బహిష్కరణ పేరుతో తనను సభ్యత్వం నుండి తొలగిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతూ తనను మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు ప్రస్తుతం సంఘం అధ్యక్షుడిగా ఉన్న అవధూత రజనీకాంత్ పదవి కాలం 05/09/ 2024 తో ముగిసినప్పటికీ నాపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తూ నన్ను మరియు నా కుటుంబ సభ్యులను మానసికంగా వేదనలకు గురి చేయిస్తున్నారని అన్నారు గతంలో నేను అతనిపై సంఘం అధ్యక్షుడిగా పోటీ చేసిన సమయంలో నన్ను బెదిరింపులకు గురి చేసి పోటీ నుండి తప్పించారని మళ్లీ సంఘం ఎన్నికలు వస్తున్న తరుణంలో నాపై ఇలా తప్పుడు ఆరోపణలతో సంఘం సభ్యత్వాన్ని తొలగిస్తూ కుల బహిష్కరణ చేస్తున్నారని అన్నారు నాపై తప్పుడు ఆరోపణలు చేసి కుల బహిష్కరణ చేసే పలువురు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు



## ఎర్లీ లెర్నర్ అసైన్మెంట్ టూల్ పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ -24 అక్షరం న్యూస్**
ఎర్లీ లెర్నర్ అసైన్మెంట్ టూల్ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం గూగుల్ మీట్ ద్వారా లిఅజిత్ ప్రేమ్ జి ఫౌండేషన్లి వారితో ప్రీస్కూల్ యాక్టివిటీ ప్లానింగ్ , ఇంప్లిమెంటేషన్ పై గూగుల్ మీట్ ద్వారా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అజిత్ ప్రేమ్జీ ఫౌండేషన్ ప్రతినిధులు లిఎర్లీ లెర్నర్ అసెస్మెంట్లి టూల్ ఈజీగా పిల్లలు నేర్చుకునే విధంగా రూపుదిద్దుకోవటం జరిగిందని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి అంగన్వాడి సెంటర్లో ప్రీ ప్రైమరీ రివైజ్డ్ కరికులం సిలబస్ నీ బలోపేతం చేయడానికి గాను ముందుగా బేస్ లైన్ టెస్ట్ నిర్వహించాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి, సిడిపిఓ , సూపర్వైజర్లు, జిల్లాలో గల నోడల్ ఆఫీసర్స్ ఫర్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ వారితో ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసుకొని చేసి పిల్లల ప్రీస్కూల్ డెవలప్మెంట్ కోసం షెడ్యూల్లో మార్పులు చేసుకుంటూ ప్లాన్ చేసుకొని ఇంప్లిమెంటేషన్ కచ్చితంగా చేయాలని క్వాలిటీ అసెస్మెంట్ కచ్చితంగా పాటించాలని సూచించడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, సిడిపిఓ లు, జిల్లా నోడల్ అధికారులు,సూపర్వైజర్లు, అజిత్ ప్రేమ్ జి ఆఫీసర్స్, పోషణ అభియాన్ స్టాఫ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా ఎదగాలి...



**కాంగ్రెస్ పార్టీ మహిళ కార్యకర్తలతో మనాలి ఠాకూర్ సమావేశం...**
**సేవాసమితి చైర్మన్ మనాలి ఠాకూర్...**

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
: ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా తనకు తానుగా ఎదగాలని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సతీమణి సేవా సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ పేర్కొన్నారు. గోదావరిఖని లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఈ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళ సాధికారత కార్యక్రమాలలో భాగంగా రామగుండం కార్పొరేషన్ లోని ప్రతి డివిజన్ ను అభివృద్ధి చేసే దిశగా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇదే క్రమంలో పేద, మధ్య తరగతి మహిళల కోసం ఉచితంగా కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. ఇదే క్రమంలో ఆయా డివిజన్లలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు నిరుపేద మహిళా కుటుంబాలను గుర్తించాలని సూచించారు. వారికి అన్ని విధాలుగా అండగా నిలిచి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. తద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. రామగుండం కార్పొరేషన్ లోని 50 డివిజన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రామగుండం రైల్వే స్టేషన్‌లో వందే భారత్ రైలుకు అపురూప స్పందన



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా రామగుండం రైల్వే స్టేషన్ నుంచి సికింద్రాబాద్ కు ఇటీవల ప్రారంభించిన వందే భారత్ రైలుకు విశేష స్పందన లభిస్తుంది.ఈనెల 16న వందేభారత్ రైలు ప్రారంభమైన విషయం అందరికీ తెలిసిన విషయమే.ప్రజలు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారని, రైల్వే అధికారులు తెలిపారు. అయితే ప్రస్తుతం రామగుండం నుంచి సికింద్రాబాద్ కు రిజర్వేషన్ లో.. విత్ ఫుడ్, సి సి రూపాయలు 765,విత్ఔట్ ఫుడ్ 665, రూపాయలు, ఎగ్జిక్యూటివ్ ఈసి 1,420 టికెట్ ధర ఉందన్నారు.వందే భారత రైలుకు ప్రజలు అధిక సంఖ్యలో ప్రయాణించి,తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని రైల్వే అధికారులు తెలిపారు. రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు ఒక్కసారైనా ఈ రైలు ఎక్కాలని తహతహలాడుతున్నారు.

## గోదావరి పుష్కర ఘాట్ వద్ద పారిశుద్ధ్య పనులు నిర్వహించిన ఎన్సిసి క్యాడేట్లు



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
స్వచ్చతా హీ సేవా - 2024 లో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో మంగళవారం గోదావరి పుష్కర ఘాట్ వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు , ఎన్ ఎస్ ఎస్ , ఎన్ సి సి క్యాడెట్లు స్వచ్చందంగా పాల్గొని నదీ తీరాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా , రామగుండం నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు , హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే చందర్

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ గారు మంగళవారం హైదరాబాదు తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ ని మార్యాద పూర్వకంగా కలిసారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కే.టీ.ఆర్ గారు కోరుకంటి చందర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణిలో లాభాల వాటా తగ్గడంపై కార్మికుల అభిప్రాయాల గురించి చర్చించారు.



## బీజేపీ అసెంబ్లీ ముఖ్యనాయకుల సమావేశం



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 24 అక్షరం ప్రతినిధి**
శేరిలింగంపల్లి మసీదుబండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు అధ్యక్షతన నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాల్దా అశోక్ , కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, రవీంద్ర రావు, కో కన్వీనర్ మణిభూషణ్ సీనియర్ నాయకులు వసంత్ కుమార్, మహిపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, పాతూరి కరుణ ముఖ్యనాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జన్మ దినోత్సవ వేడుకలు అన్ని బూత్ లలో ఘనంగా నిర్వహించాలని కోరారు, ఈ సందర్భంగా రాష్ట్ర కార్యాలయం పిలుపు మేరకు ప్రతి ఇంటికి వెళ్లి కనీసం 100 మంది సభ్యులను నమోదు చేయాలని సూచించారు, డివిజన్ల వారీగా నియమించిన ఇంచార్జులు ఇంచార్జులను, సహా డివిజన్ కమిటీలు బూత్ స్థాయి నాయకులకు అండగా ఉంటారని తెలిపారు, క్రియాశీల నాయకులు కావాలనే ప్రతి ఒక్కరూ 2000 నుండి 10000 మంది సభ్యులను నమోదు చేయాలన్నారు, టోల్ ఫ్రీ నెంబర్ 8800002024 కు మిస్డ్ కాల్ ఇప్పించి తద్వారా వచ్చిన లింక్ లో వారి వివరాలను పూర్తి చేయించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు , జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు, కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు మొదలగు వారు పాల్గొన్నారు.


## ఉత్సాహంగా జోనల్ స్థాయి ఎస్.జి.ఎఫ్. క్రీడా పోటీలు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 24, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ జోనల్ స్థాయి ఎస్. జి.ఎఫ్ వాలీబాల్, కబడ్డీ అండర్ 14 ,17 బాల బాలికల క్రీడా పోటీలు మంగళవారం సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా డి.వై.ఎస్.ఓ. సురేష్ పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు.అనంతర వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక దారుణ్యానికి దోహదపడతాయని క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, ఓడినంత మాత్రాన కృంగి పోకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని అన్నారు. ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీల పాల్గొన్న విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులకు,సాయి కిరణ్ సివిల్ కాంట్రాక్టర్ బహుమతులు స్పాన్సర్ చేశారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల విద్యాధికారి సురేందర్, ఓదెల మండల విద్యాధికారి రాజయ్య, ఎం.పీ.డీ.వో. దివ్య దర్శనం రావు, జిల్లా ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాస్వామి,జోన్ కన్వీనర్లు, జోనల్ కన్వీనర్ దాసరి రమేష్, మండల కన్వీనర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రణయ్,ఆసియా, సంధ్య, కుమార్ కిషోర్, ప్రసాద్, సరోజ, విష్ణు, హరికృష్ణ, రాజేందర్ రెడ్డి, సదానందం, వెంకటేష్, శ్రీనివాస్, సంపత్,సత్యం, శివ, ప్రవీణ్, సతీష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం.!

**దిశా - నిర్దేశం చేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**





**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 24 అక్షరం ప్రతినిధి**
శేరిలింగంపల్లి మంగళవారం తెలంగాణ భవన్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశానికి హాజరై విజయవంతం చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు విద్యార్థి నాయకులకు, బిఆర్ఎస్ అభిమానులకు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ పేరు పేరునా ధన్యవాదలు తెలిపారు. పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిధిగా పాల్గొని నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారని అతి తొందరలో వచ్చే ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుందని, భవిష్యత్తులో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకి సముచిత స్థానం ఇస్తామని, ఏలాంటి ఇబ్బందులు ఎదురైన పార్టీ అండగా ఉంటుందని, బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పైన పోరాటం చేయాలని కేటీఆర్ సూచించారని రవీందర్ యాదవ్ అన్నారు.

## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 24 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లాలోని స్థానిక గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఫార్మేషన్ డే సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గాయత్రి డిగ్రీ కళాశాల నుండి అయ్యప్ప టెంపుల్ మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ లో చేరడం వలన విద్యార్థులకు సామాజిక సేవ మరియు క్రమశిక్షణ అలవరుస్తుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్ ఏ సమద్ మరియు అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.



# యూట్యూబ్ న్యూస్ చానల్స్‌కు అనుమతులు తప్పనిసరి....!

## గుర్తింపు పొందిన యూట్యూబ్ ఛానల్స్ కూడా అక్రిడేషన్స్ ఇవ్వాలి..!
## రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ప్రముఖ సంపాదకులు.







**హైదరాబాద్ సెప్టెంబర్ 24 అక్షరం ప్రతినిధి యూట్యూబ్ న్యూస్** చానల్స్ గుర్తింపు అక్రిడిటేషన్ల జారీ, తదితరాలకు, నియమ నిబంధనలు, అనుసరించాల్సిన విధివిధానాలపై, తెలంగాణ మీడియా అకాడమీ సోమవారం హెూటల్ టూరిజం ప్లాజా లో చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ప్రముఖ సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు, యూట్యూబ్ చానెల్స్ నిర్వాహకులు పలు సూచనలు చేశారు.రౌండ్ టేబుల్ సమావేశంలో దాదాపు 50 మంది సీనియర్ జర్నలిస్టులు, సంపాదకులు,యూట్యూబ్ ఛానల్ ప్రతినిధులు వాటి వ్యవస్థాపకులు హాజరయ్యారు. పత్రికలకు ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్, టీవీ చానల్స్ కు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ %డ% బ్రాడ్కాస్టింగ్ గుర్తింపు, కంపెనీ ఆక్ట్ కింద నమోదు కావటం యూట్యూబ్ న్యూస్ చానెల్స్ కి కూడా అవసరమని అభిప్రాయపడ్డారు. న్యూస్ వెబ్సైట్లకి కూడా అలాంటి నియమనిబంధనలే ఉన్నాయన్నది గుర్తు చేశారు. యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపుకు అనుసరించాల్సిన అంశాల పై ఈ కార్యక్రమంలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ విషయాలు కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశాలు అయినందున వాటిని అమలుపర్చాల్సిన కర్తవ్యం యూట్యూబ్ చానెల్స్ పై ఉందని సమావేశం అభిప్రాయబడింది. అకాడమీ ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం పట్ల సమావేశంలో పాల్గొన్న వాళ్ళందరూ హర్షం వెలిబుచ్చారు. ఇంకా దీనిపై నిర్దిష్ట చర్యలు జరపడానికి మరిన్ని చర్చలు జరపాలని, రౌండ్ టేబుల్ లో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణలో ఇది మొదటిదని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ అంశం పై ఇంకా లోతైన చర్చ జరగాల్సి ఉందన్నారు.భావస్వేచ్ఛకు ఉన్న పరిమితులకు లోబడి, జర్నలిజం వృత్తికి అనుగుణంగా, ఎప్పటికప్పుడు వార్తలు, చర్చా గోష్టిలు, ఇంటర్వ్యూలు, ప్రత్యేక కథనాలు ప్రసారం చేస్తున్న యూట్యూబ్ సంస్థలను మాత్రమే మీడియా సంస్థలుగా గుర్తించవచ్చనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సబ్ స్క్రయిబర్స్, వ్యూస్ ని ప్రధాన క్రైటేరియగా తీసుకోరాదని, ఎందుకంటే అంగట్లో సరుకుల్లాగా వాటి విక్రయం జరుగుతుందని పలువురు అభిప్రాయ పడ్డారు. వ్యక్తిగత ఎజెండాలతో, ద్వేషాలతో, కక్ష్యపూరిత ధోరణులతో, సమాజాన్ని తప్పు ద్రోవ పట్టించే వైఖరితో ప్రసారాలు చేస్తున్న వారిని పరిగణలోకి తీసుకోకపోవడం మంచిదనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది.ఎలాంటి చట్టబద్దత లేకుండా యూట్యూబ్ ప్లాట్ ఫామ్ లు సృష్టించి, హద్దు అదుపు లేకుండా చెలామణి అవుతున్న వారికి గుర్తింపు ఇవ్వడం ద్వారా మీడియా వ్యవస్థకు మచ్చ కలుగుతుందని, ఇందుకుగాను సంస్థ రిజిస్ట్రేషన్, లేబర్ లైసెన్స్, పోస్టల్ లైసెన్స్, ట్రేడ్ మార్క్ లైసెన్స్, జిఎస్టీ రిజిస్ట్రేషన్, కార్యాలయ నిర్వహణ తీరు, సిబ్బంది తదితర అంశాలను పరిశీలించాలనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. యూట్యూబర్స్ చేస్తున్న ప్రసారాలు జర్నలిజం నైతిక ప్రమాణాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది.సియాసత్ మేనేజింగ్ ఎడిటర్, ఎమ్మెల్సీ ఆమెరలి ఖాన్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కే. శ్రీనివాస్ , ముఖ్యమంత్రి సి పి ఆర్ ఓ, అయోధ్య రెడ్డి, మీడియా అకాడమీ పూర్వాధ్యక్షులు అల్లం నారాయణ, ప్రముఖ జర్నలిస్టులు దిలీప్ రెడ్డి, కట్టా శేఖర్ రెడ్డి, పద్మజా షా, ఎం. ఏ. మాజీద్, కరుణాకర్ దేశాయ్, జర్నలిస్టు సంఘాల నాయకులు విరహత్ అలీ, మామిడి సోమయ్య, పలు యూట్యూబ్ ఛానళ్ల ప్రతినిధులు, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్, మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా భాద్యతగా విధులు నిర్వర్తించాలి :

### -లక్ష్మిదేవిపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ రోహిత్ రాజు..

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/లక్ష్మిదేవిపల్లి/ సెప్టెంబర్ 24/అక్షరం న్యూస్ :**



లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరగకుండా నిత్యం పెట్రోలింగ్ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నేర విచారణలో జాప్యం జరగకుండా బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా బాధ్యతగా పనిచేయాలని సూచించారు. సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. అదే సమయంలో పోలీస్ స్టేషన్కు వచ్చిన బాధితులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలను నడిపే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం సిబ్బంది సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సై రమణారెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

నాయకులు ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలిలి...

## అధికారులు ప్రజలకు జవాబుదారీ గా ఉండాలి...

### ... ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ..



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

: ప్రజా ప్రతినిధులు ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు%డ% రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ స్పష్టం చేశారు. గోదావరిఖనిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లలో నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని సూచించారు. ఇదే క్రమంలో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు ఎప్పటికప్పుడు స్పందించాలని పేర్కొన్నారు. అధికారులు ప్రజల సమస్యల విషయంలో స్పందించకపోతే ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఇదే క్రమంలో దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ క్రమంలోనే ఇటీవల రామగుండంలో మూతపడిన జన్ కో పవర్ ప్లాంట్ స్థానంలో త్వరలో 1లి800 మెగావాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమైనవని అన్నారు. స్థానికంగా ఉన్న అర్హులైన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా మూతపడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు స్థానంలో జల విద్యుత్ కేంద్రం ఏర్పాటు కోసం అన్ని రకాల రూపకల్పన చేశానన్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి కార్మికుల సంక్షేమంలో భాగంగా సంస్థ సాధించిన లాభాలలో 33 శాతం వాటా ఇప్పించామని గుర్తు చేశారు. అలాగే సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 25 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఎన్నడూ లేని విధంగా ఐదువేల దసరా బోనాంజా ప్రకటించమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి, అన్ని రకాల అభివృద్ధి పనులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం అండదండగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో మహంకాళి స్వామి పాత పెల్లి ఎల్లయ్య బొంతల రాజేష్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత

### -జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి...



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/సెప్టెంబర్24/అక్షరం న్యూస్ :**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సూచించారు. జిల్లా కోర్టు ఆవరణలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి సామాజిక బాధ్యత అని తెలిపారు. కోర్టు ఆవరణలో ఉన్న చెత్తను న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తొలగించారు. ఈ సందర్కొభంగా త్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమని ఆయనను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం గాంధీ జయంతి సందర్భంగ జిల్లా కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమంను నిర్వహించుకోవడం మంచి పరిణామం అని అన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్‌లో ఐదు పోలీస్ స్టేషన్ ఎంపిక చేయగా నాలుగవ స్థానం

### రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సత్వర సేవలు అందించిన 10 పోలీస్ స్టేషన్ లు ఎంపిక చేయగా మూడవ, ఐదవ స్థానం పొందిన రామగుండం పోలీస్ కమీషనరేట్

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



రామగుండం పోలీస్ కమీషనరేట్ గోదావరఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ ఆఫీసర్ గా పని చేస్తున్న మహిళా కానిస్టేబుల్ వెంకట లక్ష్మి పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితుల తో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని పోలీస్ సమస్య చట్ట పరిధిలో సమస్య పరిష్కారం చేస్తారనే నమ్మకం, భరోసా కల్పించి సంబంధిత అధికారి కి వారిని కల్పించి మరి వారి పిటిషన్ ఆన్లైన్ చేసి వారికి రిసిప్ట్ ఇవ్వడం జరుగుతుంది దానిలో భాగంగా ఉత్తమ సేవలు అధించినందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ ఐదు పోలీస్ స్టేషన్ లను ఎంపిక చేయగా అందులో నాలుగవ స్థానం సాధించారు.అదేవిధంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి 1 టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య మరియు పెద్దపల్లి జోన్ ధర్మారం ఎస్ఐ లక్ష్మణ్ మరియు వారి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏదైనా సమస్యలతో పోలీస్ స్టేషన్ లకు వచ్చిన బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యలను విని చట్టపరిధిలో పరిస్కారించడం, వారికి పోలీస్ ఎల్లప్పుడూ ఉంటుందని నమ్మకం కలిగేలా చేయడం వలన ప్రజల ఆన్లైన్ ఫీడ్ బ్యాక్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సత్వర సేవలు అందించడం లో 10 పోలీస్ స్టేషన్ లను ఎంపిక చేయగా బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మూడవ స్థానం మరియు ధర్మారం పోలీస్ స్టేషన్ ఐదవ స్థానం పొందడం జరిగింది.సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## అర్హులందరికీ రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి...

### కందునూరి శ్రీనివాస్ సిపియం గార్ల మండల కార్యదర్శి...

**మహబూబాబాద్/గార్ల/సెప్టెంబర్ 24/అక్షరం న్యూస్...**



గార్ల మండలంలో అర్హులైన నిరుపేద ప్రజలందరికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని రకాల సంక్షేమ పథకాలను ఎటువంటి నిబంధనలు విధించకుండా వర్తింపచేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలోని స్దానిక మంగపతిరావు భవనంలో సిపిఎం మండల నాయకులు వి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ,నిబంధనల పేరుతో సంక్షేమ పతకాలను పేద,మధ్యతరగతి కి చెందిన ప్రజలను దూరం చేయవద్దని కోరారు. గత పది సంవత్సరాల నుండి నేటి వరకు నిరుపేద ప్రజలకు సొంతింటి కల అందని ద్రాక్ష లాగే మారిందన్నారు. సమావేశంలో సిపిఎం నాయకులు కందునూరి కవిత, హరి నాయక్, ఈశ్వర్ లింగం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించాలి

### .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష- లిగ్రామ పంచాయతీ ఓటర్ జాబితా రూపకల్పనను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ -24 అక్షరం న్యూస్**

గ్రామపంచాయతీ ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం లోని రాఘవపూర్ గ్రామం, కమాన్ పూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి గ్రామ ఓటర్ జాబితా రూపకల్పన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, డ్రాఫ్ట్ ఓటరు జాబితా పై వచ్చిన ఫిర్యాదులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ జాబితా రూపకల్పనలో వస్తున్న ఇబ్బందులు, సమస్యలను మండలాల వారిగా తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని గ్రామపంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఎంపిఓ కు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కమాన్ పూర్ ఎంపిడిఓ జి.లలిత, మండల పంచాయతీ అధికారి భాస్కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి చేయూత 21 వేలు ఆర్థిక సాయం

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 24**



(అక్షరం న్యూస్) తనతో పని చేసిన స్నేహితుడు చనిపోవడం బాధాకరమని మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మృతి కుటుంబానికి అండగా నిలవాలని కృతనిచ్చేయంతో ఇరవై ఒక్క వెయ్యి మృతి చెందిన స్నేహితుడు కుటుంబానికి అందించి మానవత్వం చాటుకున్న అమాలి సంఘం సభ్యులు స్థానిక వివరాలకు వెళ్తే ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామానికి చెందిన నాగపురి శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందాడు ఎలాంటి ఆస్తు పాస్తులు లేక తనతోటి అమాలి పని చేస్తూ ఆడుతూ పాడుతూ అందర్నీ ఉత్సాహపరుస్తూ తమలో ఒకరైన శ్రీనివాస్ మృతి చెందడంతో అమాలి సంఘం నాయకులు కొంత ఆవేదనకు గురయ్యారు నిరుపేద కుటుంబమైన మృతుడి శ్రీనివాస్ కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయంగా 21 వేల రూపాయలు కుటుంబానికి అందించి మృతుని కుటుంబానికి బాసటగా నిలిచిన అమాలి సంఘం సభ్యులు మరియు గ్రామానికి చెందిన గాజుల కుమార్ ఒక క్వింటల్ బియ్యం 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు కుడుమానికి ఆర్థిక సాయం అందించిన.పలువురిని గ్రామంలో ప్రజలంతా అభినందనలు తెలియజేస్తున్నారు ఈ సందర్భంగా అమాలి సంఘం నాయకులు మాట్లాడుతూ మాతోటి కలివిడిగా తిరిగి ఎంతో ఆప్యాయతకు ఉండేవాడని అతను మృతి చెందడంతో కుటుంబ సభ్యులకు ఏదో మాకు తోచిన సాయం చేయడం ఆనందంగా ఉందని ఇంకా ఎవరైనా దాతలు ఇలాంటి నిరుపేదలను ఆదుకోవాలని కోరారు ఈ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాలాంటి నిరుపేదలకు ఆర్థిక సాయం చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ పలకల కరుణాకర్ రెడ్డి ఉప్పల ఓదెలు నాగపూర్ కుమార్ తో పాటు మృతి కుటుంబ సభ్యులు ఉన్నారు

# పరామర్శ



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -24(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండల కేంద్రం లో టీ ఆర్ ఎస్ వీ మండల అధ్యక్షులు ఎం డీ నవాజ్ వల్ల తాత నజీర్ వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందడం తో వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను తాజా మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను కలిసి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య ,బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సురేందర్ రావు ,యూత్ అధ్యక్షులు శీలం స్వామీ ,బీ ఆర్ ఎస్ సోషల్ మీడియా బద్దీపడిగే నందు తదితరులు ఉన్నారు

## బాధిత కుటుంబంకు మిత్ర సేన యూత్ సాయం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -24(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని సుభాష్ నగర్ లో ఇటీవల మరణించిన పర్స రాజయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను "మిత్ర సేన" యూత్ సభ్యులు పరామర్శించారు వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందచేశారు వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియచేశారు.ఎలాంటి ఆపద వచ్చిన తమ దృష్టికి తీసుకెళ్తే తోచిన సహాయం అందిస్తామన్నారు మృతుని కుటుంబసభ్యులు మిత్ర సేన యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో "మిత్ర సేన" సభ్యులు పాల్గొన్నారు

## జల్లారంలో పోషన్ మహాన్ క్యాంప్




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 24 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం జల్లారం(సింగిరెడ్డి పల్లి) గ్రామంలో ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పోషన్ మహాన్ క్యాంప్ జరిగింది. అంగన్ వాడీ సెంటర-1,2 లలో పిల్లలకు మెడికల్ క్యాంప్ నిర్వహించారు. పిల్లల ఎత్తు,బరువు,కొలతలు తీసారు. అందరూ పిల్లలు ఆరోగ్యంగా ఉన్నట్లు గుర్తించారు. సామ్ మామ్ పిల్లలను గుర్తించడం జరిగింది. బాలామృతం గురించి వివరించి,అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపరవైజర్ కొప్పుల అనిత, డా.సల్మా బేగం,హెల్త్ అస్సిటెంట్ ఏ.శోభరాణి,అంగన్ వాడి టీచర్ జె.వరలక్ష్మి, సిహెచ్.సులోచన,ఆశా వర్కర్ కె.సునీత,వీబీ స్వర్ణ లత పాల్గొన్నారు.

## గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దండి

### .... పన్నుల వసూల్ పై దృష్టి పెట్టండి

### ... జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య



**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 24 అక్షరం న్యూస్**
వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా సంపూర్ణ పారిశుధ్యం చేపట్టాలని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య సూచించారు. పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయములో పెద్దపల్లి మండలములో డైలీ సానిటేషన్, టాక్స్ కలెక్షన్ స్వచ్ఛతా హి సేవ, సెక్రియేషన్ షెడ్ కంపోస్ట్ ప్రిపరేషన్, ఎల్ ఆర్ఎస్ అప్లికేషన్ సర్వే మరియు ఇతర అంశముల పై రివ్యు మీటింగ్ తీసుకోవడమ జరిగినది. ఈ యొక్క మీటింగ్ లో పెద్దపల్లి డి ఎల్ పి ఓ, ఎంపీడిఓ, ఎంపీ ఓ, పంచాయతీ కార్యదర్శులు, ఈ పంచాయత్ కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంపీడబ్ల్యు వర్కర్లు పాల్గొన్నారు.

## పిడుగు పడి వ్యక్తి మృతి



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ సెప్టెంబర్ 24(అక్షరం న్యూస్)**
కొత్త గూడ మండలం లోని మంగళవారం జరిగింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బత్తులపల్లి గ్రామానికి చెందిన దుర్గం లక్ష్మయ్య (65) గ్రామ శివారులో మొక్కజొన్న పంట కాపలకు వెళ్లాడుఈక్రమంలో ఉరుములు మెరుపులుతో వర్షం వస్తుందని ఇంటికి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు ఈసంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# దేవాలయాల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలి

### ... దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్

### కాళేశ్వరం-మంథని- రామగిరి సర్క్యూట్ అభివృద్ధి చర్యలు

### గౌతమేశ్వర ఆలయం వద్ద 2027 పుష్కరాల నిర్వహణకు చర్యలు

### సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కళా భారతి నిర్మాణానికి స్థలం గుర్తింపు

### దేవాలయాలు, పర్యాటక అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యల పై సమీక్షించిన దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ -24 అక్షరం న్యూస్**
మంథని ప్రాంతంలోనే దేవాలయాల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు.మంగళవారం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మంథని లోని మహా లక్ష్మి దేవాలయంలో దేవాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హన్మంత రావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌతమేశ్వర దేవాలయాన్ని పురావస్తు శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం పురపాలక కార్యాలయంలో దేవాలయాలు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిదేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్లి మాట్లాడుతూ, కాళేశ్వరం దేవాలయం, మంథని పరిసర ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలను సందర్శించామని అన్నారు. కాళేశ్వరం - మంథని- రామగిరి సర్క్యూట్ ను అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కాళేశ్వరం దేవాలయం లోపల, పరిసరాలో అభివృద్ధి పనులు చేపట్టే భక్తులకు అవసరమైన వసతులు ఏ రకంగా కల్పించాలనే అంశం పై కాళేశ్వరంలో చర్చించామని అన్నారు. గోదావరి నది ఏ రకంగా శుభ్రం చేయాలి, పుణ్య స్నానాలు చేసేందుకు అవసరమైన షవర్, మహిళలకు స్నానాల గదుల ఏర్పాటు మొదలగు అంశాలను చర్చించామని అన్నారు. మంథని లోని మంత్రపూట క్షేత్రంలో బౌద్ధ కాలం జన కాలం నాటి విగ్రహాలు దొరికాయని, ఇక్కడ దేవాలయాలను సందర్శించి పెద్దలు, అర్చకులు అధికారులతో చర్చించి అభివృద్ధికి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అన్నారు. మంథనిలోని దేవాలయాలను సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకు , వచ్చే భక్తులకు కావాల్సిన సదుపాయాల కల్పన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి రూపొందించే ప్రణాళికల్లో స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు. 2027 సంవత్సరంలో గోదావరి పుష్కరాలు వస్తున్నాయని, దానికి సంబంధించి ఘాట్ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. గౌతమేశ్వర ఆలయం వద్ద పుష్కారాల సమయంలో పార్కింగ్ ఎక్కడ చేయాలో పరిశీలించాలని అన్నారు. మంథనిలో ఉన్న దేవాలయానికి ఒక గుడి నుంచి మరో గుడికి హెరిటేజ్ వాకింగ్ చేసే దిశగా ప్రణాళిక చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాలయాలకు సంబంధించి కామన్ పార్కింగ్ ఏరియా ఏర్పాటు చేయాలని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వీలుగా కళాభారతి లాంటి భవనం నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక చేయాలని అన్నారు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, మంథని పట్టణంలో 6 దేవాలయాలు 2 కిమి రెడియస్ లో ఉన్నాయని అన్నారు. సిలేశ్వర సిద్దేశ్వర దేవాలయం పురావస్తు శాఖ పరిధిలో ఉంటుందని అన్నారు. గౌతమేశ్వర ఆలయం వద్ద స్నానాల ఘాట్, షవర్లు, స్నానపు గదులు ఏర్పాటు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, స్కంద పురాణం క్రింద గౌతమేశ్వర ఆలయ పురాణం తెలుసుకొని దీనికి సంబంధించి లైట్ షో, వాటర్ షో ఏర్పాటు అవకాశాలను పరిశీలిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. మహాలక్ష్మి ఆలయం వద్ద ఉన్న మహాలక్ష్మి చెరువు ఆక్రమణలు తొలగించి పునరుద్ధరిస్తామని, చెరువులో డ్రైనేజీ వాటర్ కలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పర్యాటకశాఖ పరిధిలో రామగిరి జిల్లాను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, తహసిల్దార్, పురావస్తు శాఖ అధికారులు, దేవాదాయశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడ్డ పినపాక తహసిల్దార్ సూర్య నారాయణ సస్పెండ్...

### - సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

### - కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్...



**భద్రాద్రి కొత్తగూడెం,పినపాక, సెప్టెంబర్ 24(అక్షరంన్యూస్):**
ఏజెన్సీ నిబంధనలు అతిక్రమించి ఇష్టా రీతిన డబ్బులు దండుకున్న తాసిల్దార్ ని విధుల నుంచి తొలగించి శాఖపరమైన చర్యలు తీసుకున్న భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పినపాకలో స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విధుల నుంచి తొలగించబడ్డ తాసిల్దార్ తోట సూర్యనారాయణ పార్లమెంటు ఎన్నికలకు ముందు పదవి బాధ్యతలు స్వీకరించాని,స్వీకరించిన కొద్ది రోజులకే కొంతమంది బ్రోకర్లను ఏర్పాటు చేసుకొని తాసిల్దార్ కార్యాలయాన్ని కేజీల లెక్కన అమ్ముకున్నారని ఆరోపించారు. ఏజెన్సీలో గిరిజన, గిరిజనేతర అని తేడా లేకుండా చట్టానికి విరుద్ధంగా పట్టాలు చేసి రూ.2కోట్ల అవినీతికి పాల్పడ్డాడని తమ దగ్గర సమాచారం ఉందని తెలిపారు. ఎకరాకు లక్ష నుండి రెండు లక్షలు తీసుకొని వారసత్వ పట్టాలు మంజూరు చేసినాడు. గత రెండు మూడు సంవత్సరాలు, ఇటీవల కొన్న గిరిజనుల నుంచి గిరాజనేతరులు కొనుగోలు చేసిన భూములకు సైతం పట్టాలు చేసి పాసుబుక్కు ఇప్పించారని అన్నారు. సూర్యనారాయణ తహశీల్దార్ గా విధులు నిర్వహించిన సమయంలో భూములకి ఇచ్చిన అన్ని పట్టాదారు పుస్తకాలపై విచారణ చేయడానికి ప్రత్యేక అధికారిని నియమించాలని జిల్లా కలెక్టర్ ని భవాని శంకర్ కోరారు.ఏజెన్సీ ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని అధికారులు దోచుకోవడం తగదని నిస్వార్థంగా సేవలందించాలని ఆయన అధికారులకు సూచించారు.

## శ్రమదానంతో రోడ్డు గుంతలు పూడ్చిన మండల అధ్యక్షుడు- జాడి వెంకటేశ్వర్లు





### గంగారం ఎస్సై రవికుమార్ సహకారంతో

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ సెప్టెంబర్ 24 (అక్షరం న్యూస్)**
పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దానసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు గంగారం మండలం లో ప్రధాన రోడ్డు గుంతల మయమై రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కరంగా మారగా పోలీసు వారి సహకారంతో శ్రమ దానం చేసి మంగళవారం లోతైన గుంతలను పూడ్చి ఇబ్బందులు తొలగించారు. దాదాపు రోడ్డు మీద ఉన్న మొత్తం లోతైన గుంతలు, వర్షానికి నీరు చేరి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉండేది. పరిస్థితులను గమనించిన గంగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, గంగారం ఎస్సై రవికుమార్ సహకారంతో జెసిపి మరియు ట్రాక్టర్ లతో మొరం పోయించి స్వయంగా శ్రమదానం చేసి గుంతలు పూడ్చి చదును చేశారు. మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్ల తన ఉదార స్వభావంతో స్పందించి తను సొంత డబ్బులతో అప్పటికప్పుడు మొరం తెప్పించి వర్షాలకు, నీటి నిలువలకు ఎలాంటి తావు లేకుండా, రోడ్డు బాగుండేలా గుంతలు పూడ్చి మొరం పోసి లేవలింగ్ చేయించారు. మండల అధ్యక్షుడై ప్రజల బాగోగులను కోరుకునే వ్యక్తిగా మరియు పోలీసుల శ్రమ దానం వారి సేవా భావం చూసి మండల వాసులు, వాహన దారులు, బాటసారులు జాడి వెంకటేశ్వర్లు, పోలీసులను ఎంతగానో మెచ్చుకున్నారు. శబ్బాష్ పోలీస్ అంటూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, గంగారం ఎస్సై రవి కుమార్ మరియు పోలీస్ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## బీరప్ప గొర్రెల పెంపకందారుల ప్రాథమిక సహకార సంఘం కమిటీ ఎన్నిక



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు 24**
: మండల కేంద్రంలోని కురుమ సంఘం భవనంలో బీరప్ప గొర్రెల పెంపకందారుల ప్రాథమిక సహకార సంఘం కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా కో-అపరేటివ్ సూపరింటెం డెంట్ వేణుగోపాల్ వ్యవహరించారు. అధ్యక్షుడిగా పేర్నె రవి, ఉపాద్యక్షుడిగా బడితే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మరాటి జంపయ్య, డైరెక్టర్లుగా వెంకటేష్, నాగరాజు, అనిల్, ద్యావర రాజు, ప్రసాద్, పేర్నె లెనిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక కార్యక్రమంలో గుండా వెంకటయ్య, మాల్ల యాకయ్య, మాయ రాములు, నర్సింహులు, కుమార్, నాగరాజు, వీరస్వామి, కు మారస్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయిరాలిగా పురం సునీతా రమణ.



**సుల్తానాబాద్.(పెద్దపల్లి జిల్లా), సెప్టెంబరు 24, అక్షరం న్యూస్.**
తెలంగాణ రికాగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఐ.పీ.ఎస్. ఉన్నత పాఠశాల మ్యాథ్స్ టీచర్, స్కూల్ ఇంచార్జ్ శ్రీమతి పురం సునీతా రమణ ఉత్తమ ఉపాధ్యాయిరాలిగా అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా పట్టణం లోని ప్రముఖులు అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని, మీ విద్యా బోధనలతో మరెంతో మంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఆకాక్షించారు.

# బీజేపీ సభ్యత్వ నమోదుకు స్పందన

## బీజేపీ మండల కార్యదర్శి బాధ నరేష్





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -24(అక్షరం న్యూస్ )**

బీజేపీ సభ్యత్వ నమోదుకు మండల వ్యాప్తంగా స్పందన వస్తుంది అని ముస్తాబాద్ బీజేపీ మండల కార్యదర్శి బాధ నరేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలో ని చీకోడ్ గ్రామంలో వారి ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు బాధ నరేష్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రపంచ దేశాలు సైతం భారతదేశ వైపు చూస్తూ ఉన్నాయని దీని యొక్క గొప్పతనం నరేంద్ర మోడీ కే మాత్రమే దక్కుతుందని వారన్నారు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా విస్తరించిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు ఛీకోడు గ్రామంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రజలు స్వతహాగా సభ్యత్వం తీసుకోవడానికి ఉత్సాహం చూపెట్టారని మోడీ పాలలోనే రామరాజ్యం వస్తుందని దేశ రక్షణ ఉంటుందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు పిట్ల ఏళ్ళం సత్తయ్య ప్రభాకర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# దేశప్రగతి బీజేపీతోనే సాధ్యం

## బీజేపీ మండల అధ్యక్షులు మెరుగు ఆంజగౌడ్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -24(అక్షరం న్యూస్ )**

దేశ ప్రగతి బీజేపీతోనే సాధ్యమని పార్టీ మండల అధ్యక్షులు మెరుగు ఆంజగౌడ్ అన్నారు.సభ్యత్వ అభియాన్ జాతీయ పార్టీ ఆదేశాల మేరకు ముస్తాబాద్ మండల పరిధిలోని నామపూర్ గ్రామంలో245,246,247 బుత్ లలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం మోదీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. కేంద్ర సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి చేరేవిధంగా చూడాలన్నారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, ప్రతీ పల్లెలో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలన్నారు బూత్ లలో మహిళలు ఎక్కువగా చేరడం అభినందనియం అన్నారు ఈదేశానికి ప్రధానమంత్రి మోడీ ఉండడం వల్లనే దేశం సుభిక్షంగా ఉందని అందుకే పార్టీలో కి రావడం జరిగిందని వారు తెలిపారని అన్నారు ఈ కార్యక్రమంలో గుండవేని తిరుపతి, గూడెపుమధు,గుగ్గిళ్ల శివ, గ్రామ ప్రజలు,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ మన్మయుల సంఘము ఆత్మీయ సమ్మేళనం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -24(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ మన్మయ సంఘం గౌరవ అధ్యక్షులు రుద్రోజు రమేష్, అధ్యక్షులు విశ్వనాధుల బాలస్వామి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాజిక వర్గం కుటుంబ సభ్యులకు వనభోజనాలు ఏర్పాటు చేశారు.వారంతా ఒకచోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. కుటుంబ సమేతంగా వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు.అంతా కలిసి ఒకచోట చేరి గ్రూప్ ఫోటోలు దిగారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు.తరచూ ఇలాంటి సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆత్మీయ అనుబంధాన్ని కొనసాగించేందుకు ఆస్కారం ఉంటుందని సందర్భంగా పలువురు వ్యాఖ్యానించారుకుటుంబ సమేతంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం సంతోషంగా ఉంది అన్నారు ముఖ్య అతిధి గా వచ్చిన వైద్యులు చింతోజు రాజారాంకు సంఘ సభ్యులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మారేపు అశోక్, ప్రధాన కార్యదర్శి కోడిమెల స్వామి, కోశాధికారి కొత్తపెల్లి నారాయణ చారి, లక్ష్మీనారాయణ, శంకరు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన కార్మికులకు మండిచేయి

## మోసపూరిత లాభాలు అంటూ టీబీజీకేఎస్ నాయకుల ఆరోపణ - ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం



మలిదశ ఉద్యమంలో దక్షిణ భారతదేశాన్ని చీకటిమయం చేసి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర సాధించుకున్న సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మొండి చేసి చూపిందని టీబీజీకేఎస్ నాయకులు అన్నారు.మంగళవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో సింగరేణికి సంస్థకు 2023/24 ఆర్థిక సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రాతినిధ్య, గుర్తింపు సంఘాల మోసపూరిత లాభాల ప్రకటనపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు ,తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి ల ఆదేశాల మేరకు అర్జీ త్రీ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ నాయకులు మాట్లాడుతూ సింగరేణి కార్మికులు మలిదశ ఉద్యమంలో దక్షిణ భారతదేశాన్ని చీకటిమయం చేసి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర సాధించుకున్న విషయం అందరికీ తెలిసిందే సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు దినదినగండం నూరేళ్ల ఆయుష్షుగా బతుకు వెల్లదీస్తూ రక్తాన్ని చెమటగా మార్చి బొగ్గును ఉత్పత్తి చేస్తారు గనిలో ప్రమాదం జరిగినప్పుడు బండ కింద చనిపోయిన శవాలను ముక్కలుగా ఏరుకొని దహన కార్యక్రమాలు చేయడం జరుగుతుంది అదేవిధంగా శవం కూడా దొరకనటువంటి పరిస్థితులు ఏర్పడతాయి. ఇటువంటి పరిస్థితుల్లో ప్రాణాలను పణంగా పెట్టి పని చేస్తూ కంపెనీని అభివృద్ధిలో నడవడానికి ఉత్పత్తి చేస్తూ లాభాలు సాధిస్తుంటే ఈ లాభాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమాల కొరకు మరియు గత సంవత్సరం



సాధించిన లాభాల్లో సగం లాభాలను మాయం చేసే విధంగా సగం లాభాలకే 33% కార్మికులకు ఇచ్చే విధంగా ప్రకటన ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఈ దుర్మార్గపు చర్యను సింగరేణిలోని ప్రాతినిధ్య సంఘం ఐఎన్ టియుసి అదేవిధంగా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతండడం శోచనీయమని ఎద్దేవా చేశారు. సింగరేణి బొగ్గు గనుల్లో అగ్గిరాజుకుంటే ప్రజాప్రతినిధులు గాని కార్మిక సంఘాల నాయకులు గాని మట్టికొట్టుకపోవల్సిందే ఈ విషయం రాజకీయ మరియు కార్మిక నాయకులకు తెలుసు. ఆ విధంగా కాకముందే ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణిలో ప్రాతినిధ్య గుర్తింపు సంఘాలు కార్మికులకు పూర్తిస్థాయి లాభాలలో అనగా 4701 కోట్ల రూపాయల నుండి 33 శాతం లాభాల వాటా ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక డిమాండ్ చేస్తుంది లేనిచో సింగరేణి కార్మికులను చైతన్య పరుస్తూ కలిసి వచ్చే సంఘాలతోటి సింగరేణి పరిరక్షణ ఉద్యమం చేపడుతూ సింగరేణి పరిరక్షించుకుంటామని భారత రాష్ట్ర సమితి మరియు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం హెచ్చరిస్తా అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుమార్ యాదవ్, శ్రీనివాస్, యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్, సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు,ఇసంపెల్లి రమేష్,పాశం శ్రీనివాస్ రెడ్డి, వివి గౌడ్, శ్రీకాంతారావు, అల్లం తిరుపతి, పిట్ సెక్రటరీలు దాసరి మల్లేష్, దేవరకొండ తిరుపతి,సందీప్,సురేష్, వెంకటేష్,మహేష్,సైండ్ల సత్యనారాయణ, మాలోతు రమేష్,అంబాల కొమరయ్య, శ్రీనివాస్, సంతోష్, చంద్రశేఖర్, గండి శ్రీనివాస్, ప్రమోద్,రామయ్య, వాసాల కనకయ్య, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంకు ధన్యవాదాలు..

## రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయింపు పై హర్షం -ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల చింటూ

**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 24 (అక్షరం న్యూస్):**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బీసీ కాలనీకి రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయించడం సంతోషంగా ఉందని ఎన్ ఎస్ యు ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల చింటూ అన్నారు. మండలంలో రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ముల్కనూర్ స్టేట్ బ్యాంక్ నుండి కొత్తపల్లి ఎక్స్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణానికి రూ.1 కోటి 35 లక్షలు నిధులు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మండలంలో నూతన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టలేదని ఆరోపించారు. ఎన్నో సంవత్సరాలుగా బీసీ కాలనీకి రోడ్డు లేక కాలనీవాసులు అవస్థలు ఎదుర్కొన్నామని, అయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. రోడ్డు నిర్మాణం కోసం గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు సైతం చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాలనీవాసుల కష్టాలను గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని నిధులు కేటాయించారని, అందుకు కాలనీవాసుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కల్లాకపటం తెలియని నిర్మల మనస్కులు విద్యార్థులు...

## చదువుతో పాటు, సమాజ సేవ పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి...

## ఇస్లావత్ చాంప్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్...



**మహబూబాబాద్/గార్ల/సెప్టెంబర్24/అక్షరం న్యూస్...**

విద్యార్థులు చదువుతో పాటు, సమాజ సేవ పట్ల అవగాహన కలిగి ఉండాలని, తద్వారా అభివృద్ధి తో కూడినటువంటి సమాజం తయారవుతుందని గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ఇస్లావత్ చంప్ల అన్నారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవము కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. అనంతరం ఇస్లావత్ చాంప్ల మాట్లాడుతూ, విద్యార్థుల ప్రథమ కర్తవ్యం విద్యాభ్యాసం, కానీ భావి భారతాన్ని నిర్ణయించవలసింది యువకులే అని అన్నారు. ప్రతి దేశ పురోభివృద్ధిలోనూ, ఉద్యమాలలోను విద్యార్థులు పాలుపంచుకుంటారన్నారు. విద్యార్థులు కల్లాకపటం తెలియని నిర్మల మనస్కులు విద్యార్థులే అని అన్నారు. ఒక మనిషి మరొక మనిషికి సహకరించడం మానవతాల క్షణం, అదేవిధంగా మనం పదిమందిలో ఉన్నప్పుడు మనవల్ల ఆ పదిమందికి ప్రయోజనం ఉండాలని అన్నారు. మనవల్ల మరొకరికి మేలు కలగాలి, ఆ విధంగా పరస్పర సహకారంగా, మంచిగా మెలగటమే సంఘసేవ అని అన్నారు. 1969 సెప్టెంబర్ 24న ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ అడపాల ప్రసాదరావు, అధ్యాపకులు,వి. రవీందర్, జి. సోమన్న, బి. జోగ్యసి హెచ్ సత్యనారాయణ, టీ. నాగేశ్వరరావు, జి. రాంబాబు,యు. శ్రీనివాస్, జి. సుజాత, ఏ.స్రవంతి,ఎన్. సంధ్య,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.%రి

# తెలంగాణ సాయుధ పోరాటం భూమి కోసం వెట్టిచాకిరీ.!.

## సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 24 అక్షరం ప్రతినిధి**



గచ్చిబౌలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగింది భూమి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. మంగళవారం గచ్చిబౌలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా ఇటీవల మరణించిన సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం ఈ దేశ చరిత్రలోనే అత్యంత విలువైన పోరాటమని ఆయన అన్నారు. దేశంలోని పేద ప్రజలకు భూమి కావాలని నినాదాన్ని పార్లమెంటు వరకు తీసుకెళ్లిన ఏకైక పోరాటం తెలంగాణ సాయుధ పోరాటం అని ఆయన గుర్తు చేశారు.ఈ రైతాంగ సాయుధ పోరాటంలో కుల మత ప్రాంతాలకు అతీతంగా కడుపు కాలిన ప్రతి ఒక్క రైతు మధ్య తరగతి ప్రజలు అందరూ కలిసికట్టుగా పోరాటం నిర్వహించారని తెలిపారు. ఇంతటి గొప్ప పోరాటాన్ని తెలంగాణ రాష్ట్రంలో కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థం కోసం కేవలం నిజం నవాబుకు వ్యతిరేకంగా హిందువులు పోరాటం నిర్వహించారని బిజెపి అసత్య ప్రచారం చేస్తుందని ఆయన తెలిపారు. బిజెపికి ఈ పోరాటానికి ఎలాంటి సంబంధం లేదని ఆయన మరో మారు తెలిపారు. కేవలం ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా బిజెపి వైఖరి ఉందని ఈ వైఖరిపై కమ్యూనిస్టు పార్టీలు, ప్రజాస్వామ్యవాదులు తిప్పి కొట్టాలని ఆయన సూచించారు. భారతదేశంలో విలీనమైన తెలంగాణ పోరాటాన్ని సైతం నేడు కాంగ్రెస్ అధికారికంగా నిర్వహించడంలో తన దొంగ వైఖరి అవలంబిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శేర్లింగంపల్లి నాయకులు శోభన్, కృష్ణ, మధుసూదన్ రావు, సీతారామయ్య, మాణిక్యం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు సాంబశివరావు, అనిల్, విజయ్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక వేలం పాట తాసిల్దారు బి యాకన్న

ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 24(అక్షరం న్యూస్)




ఈనెల 28 09 2024 న తాసిల్దార్ కార్యాలయంలో ఇసుక వేలంపాట జరుపుటకు నిర్ణయించుకున్నామని ఇసుక వేలంపాటలో పాల్గొనేవారు సకాలంలో హాజరు కావాలని తాసిల్దార్ బి యాకన్న ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బి యాకన్న మాట్లాడుతూ ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో అక్రమ ఇసుక డంపు ను గుర్తించి పోలీసుల సహకారంతో స్వాధీనం చేసుకొని తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో నిలువ చేయడం జరిగిందని నిల్వచేసిన సుమారు 25 ట్రాక్టర్ల ఇసుకను జిల్లాకలెక్టర్ కోయ హర్ష ఆదేశాల మేరకు 28 .09.2024 రోజున స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వేలంపాట నిర్వహించడం జరుగుతుంది. ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొని ఇసుకను తీసుకువెళ్ళుటకు హక్కును పొందగలరని తాసిల్దారు బి యాకన్న తెలిపారు తెలియజేశారు

## ప్రభుత్వం క్రైస్తవ సంక్షేమము పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలి....

### ఐక్యతే క్రైస్తవ సమాజానికి మేలు..
### అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్



ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 24 (అక్షరంన్యూస్)

వెంసూర్ : క్రైస్తవ సేవకులు ప్రజలు ఐక్యంగా ఉండడం ద్వారా క్రైస్తవ సమాజానికి మేలు జరుగుతుందని అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ అన్నారు. మండల పరిధిలో పల్లెవాడ గ్రామంలో మంగళవారం బేతేల్ బాప్టిస్ట్ చర్చి నందు ఏఐసీసీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాస్టర్ తేళ్ల ఎబినేజర్ అధ్యక్షతన సేవకుల సహవాస కూడిక జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి దర్నసి బాలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ ప్రజల సంక్షేమం కోసం క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దీని ద్వారా అందించే సంక్షేమ పథకాలు పొందుకునేందుకు క్రైస్తవులు ఐక్యంగా ఉండి సాధించుకోవాలని కోరారు. ప్రభుత్వం క్రైస్తవ సంక్షేమము పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలని కోరారు. క్రైస్తవులకు మందిర నిర్మాణాలకు ప్రహరీ గోడల మరమ్మతులకు ఆర్థిక సహాయం చేయాలని, కమ్యూనిటీ భవనం, స్మశానవాటికలకు స్థలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. క్రైస్తవ సమాజం పట్ల ఏఐసీసీ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు.మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..మండల అధ్యక్షులుగా రెవ మోదుగు ఒనేసీము, ఉపాధ్యక్షులు బ్రదర్ పి రామారావు, ప్రధాన కార్యదర్శి పాస్టర్ కె జాన్ బిల్ మోరి, సహాయ కార్యదర్శి పాస్టర్ జె రవి, కోశాధికారి పాస్టర్ ఆర్ మోషే, కార్యవర్గ సభ్యులు బ్రదర్ కె కోర్నేలీ, బ్రదర్ ఏ సాంబయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం లో మీడియా సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి డేవిడ్ రాజు,నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కెనడి రాజు ,బ్రదర్ తెళ్లురి సంజీవరావు, పాస్టర్ అసోసియేషన్ తెలంగాణ వ్యవస్థాపకులు జయరాజు, సత్తుపల్లి అధ్యక్షులు నిరీక్షణ రావు,పరం జ్యోతి,సుందర రాజు,జీవన్ పలువురు సేవకులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం గ్రామంలో పశు వైద్య శిబిరం..




ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 24 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు వైద్య పశు సంరద్ధక శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు.ఈ శిబిరంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్. నిషి జోషి 22 పశువులను పరీక్షించి, వాటికి గర్భకోశ వ్యాధులను సంబంధించి చికిత్స చేశారు. 45 గేదె దూడలను నట్టల నివారణ మందు తాగించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి డాక్టర్" నిషి జోషి మాట్లాడుతూ మీరు రకపు అధిక పాల దిగుబడి కొరకు ఆడా దూడలను పొందుటకు, నిర్ధారిత వీర్యమును ఉపయోగించుకోవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్లు టి. నాగభూషణం, ఎం. వెంకటేశ్వర్లు, జూనియర్ వెటర్నరీ అధికారులు నాగరాజు, చుక్కారావ్ మరియు గోపాల మిత్రులు, ఆర్. లక్ష్మణరావు, ఎం. బాబురావు, డి. వెంకటేశ్వర్లు, దాసు, రమేష్, సత్యనారాయణ , సిబ్బంది. గోపాలమిత్ర సూపర్వైజర్ తల్లాడ క్లస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలి..

- సిడిపిఓ నిర్మల జ్యోతి



ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 24 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో పోషన్ మాసోత్సవాలుమంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని, పిల్లల బరువు ప్రతినెలా తప్పని సరిగా చూపించుకొని వారు బరువు తక్కువగా ఉన్న పిల్లలను, అవసరమైతే పీహెచ్సీ కి పంపించి ఆరోగ్య పరీక్షలు చేపించాలని, మరియు బరువు తక్కువగా ఉంటే సామ్ , (ఎస్ యు డబ్ల్యు) పిల్లలును ఎన్ ఆర్ సి కపంపించాలని, వివరించారు. అనంతరం గర్భిణి స్త్రీల కు సీమంతాలు, అన్నప్రసనలు, అక్షరాభ్యాసాలు, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నిర్మల జ్యోతి, ఏ సి డి ఓ పి మహాబుబుఅలీ, సూపర్ వైజర్ సత్యవతి, పోషన్ ట్రాకర్ బిసి హరీష్, పల్లెదవకాన డాక్టర్ గోపి, సెక్రెటరీ వెంకటేశ్వరరావు, హెచ్ఎం గిరిజ, స్కూల్ టీచర్లు , కిశోర బాలికలు,అంగన్వాడి టీచర్లు ,ఆయాలు ,పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందరికీ అందాలి...

### ప్రభుత్వ అధికారులు , సిబ్బంది సమయపాలన పాటించాలి..
### ప్రతి శాఖకు సంబంధించిన ఫైలు ఈ ఆఫీస్ ద్వారానే పరిష్కరించడం జరుగుతుంది.
### అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టాలి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






మెదక్ బ్యూరో,సెప్టెంబర్ 23(అక్షరం న్యూస్):

ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయాలంటే అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సమర్థవంతమైన పాలన లక్ష్యంగా ముందుకు పోతున్నామని ఇందుకుగాను అన్ని శాఖల అధికారులు సమన్వయం చాలా అవసరమని చెప్పారు అత్యవసర పరిస్థితుల్లో అధికారులు సెలవు పై వెళ్ళినప్పుడు తప్పనిసరిగా జిల్లా కలెక్టర్ గారి అనుమతి తీసుకోవాలన్నారు 26వ తారీఖున ఇన్చార్జి మంత్రివర్యులు సమావేశం ఉన్నందున అభివృద్ధి సంక్షేమ పథకాల సమగ్ర సమాచారాన్ని తయారు చేసుకుని వివరించాలన్నారు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేపట్టాలన్నారు అమ్మ ఆదర్శ పాఠశాలల పరిశీలన చేసి నివేదికల సమర్పించాలన్నారు సివిల్ రైట్స్ డే , ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు అన్ని గ్రామపంచాయతీలో అవగాహన కల్పించాలన్నారు జిల్లాలో కుల బహిష్కరణలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు కలెక్టరేట్ కార్యాలయంలో అన్ని శాఖల లో సీసీటీవీ కెమెరాల అమర్చాలని చెప్పారు. ఈ ఆఫీస్ ద్వారా చేపట్టే ప్రతి ఫైలు ఎప్పటికీ భద్రంగా ఉంటుందని మాన్యువల్ ఫైల్స్ ఇకనుండి చూడడం జరగదని అన్నారు జిల్లాను టూరిజం స్పాట్ గా రూపొందించే విధంగా టూరిజం ప్రాంతాలను గుర్తించి లిస్టు రూపొందించి డాక్యుమెంటేషన్ రూపంలో భద్రపరిచేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సంబంధిత అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సెకండ్ హ్యాండ్ బైక్‌ను కొనుగోలు

### చేసే ముందు వినియోగదారులు ఖచ్చితంగా డాక్యుమెంట్స్/పత్రాలు వెరిఫికేషన్ చేసుకోవాలి..
### పోలీస్ కమిషనర్ సునీల్ దత్




ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 24 (అక్షరంన్యూస్)

సెకండ్ హ్యాండ్ బైక్‌ను కొనుగోలు చేసే ముందు వినియోగదారులు ఖచ్చితంగా డాక్యుమెంట్స్/పత్రాలు వెరిఫికేషన్ చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం ఓ ప్రకటన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు నిర్వహిస్తున్న విస్తృత తనిఖీలో సెకండ్ హ్యాండ్ ఫైనాన్స్ ద్వారా తీసుకున్న ద్విచక్ర వాహనాలకు సరియైన పత్రాలు, నెంబర్ ప్లేట్, రిజిస్ట్రేషన్ లేకుండా పట్టుబడిన నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని సెకండ్ హ్యాండ్ ఆటో ఫైనాన్స్ లో వున్న వాహనాల పత్రాలు తనిఖీ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించామని తెలిపారు. కొంతమంది సెకండ్ హ్యాండ్ ఫైనాన్సర్లు ఫైనాన్స్ లో తీసుకున్న వాహనాలకు నెలవారీ వాయిదాలు చెల్లించలేని ద్విచక్ర వాహనాలను నిభందనలు విరుద్ధంగా సీజ్ చేసి ఫ్రెష్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ లేకుండా బహిరంగ వేలం ద్వారా పత్రాలు లేకుండా, రిజిస్ట్రేషన్ చేయకుండా అమ్మేసి మిగతా డబ్బు రికవరీ చేసుకుంటున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేశామని తెలిపారు. ముఖ్యంగా ఎవరైనా వ్యక్తులు వాహనాలు కొనుగోలు, అమ్మకాలు చేసినట్లతే పత్రాలు పరిశీలించి ఖచ్చితంగా రిజిస్ట్రేషన్ మార్పు చేసుకోవాలని లేదంటే ఎదైనా నేరాలలో మీ వాహనాలు వున్నట్లు గుర్తిస్తే సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.ఇటీవల కాలంలో చైన్ స్నాచింగ్, దొంగతనాలు చేసే నిందుతులు పోలీసుల నుండి సీసీ కెమెరాల నుండి తప్పించుకునేందుకు ద్విచక్ర వాహనాల నెంబరు ప్లేట్ లను తొలగిస్తున్నారని అన్నారు. అదేవిధంగా చోరి చేసిన వాహనాలతోనే ఎక్కువ నేరాలు చేస్తున్నారని పెర్కొన్నారు.
ఉద్దేశ్యపూర్వకంగా నిబంధనలు అతిక్రమించి జరిమానాలు తప్పించుకునేందుకు నెంబర్ ప్లేట్ ను వంచినా, ముగుసు వేసినా, పూర్తిగా లేకుండా చేసిన వారని గుర్తించి వారి వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశించామని తెలిపారు. ప్రస్తుతం నంబర్ లేకుండా పట్టుబడిన వాహన పత్రాలు, చాయిస్ నెంబర్లు తనిఖీ చేయాలని, అలాగే చోరికి గురైన వాహనాలు ఏమైనా వున్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. వాహనాల కొనుగోలు సమయంలో అయా వాహనలపై పోలీసు కేసులు నమోదు చేశారో లేదో తెలుసుకోవాలని, బీమా, ఆర్‌సి బుక్, ఛేసిస్ నంబర్, తయారీ తేదీ, పొల్యూషన్ సర్టిఫికేట్ వంటి అన్ని పత్రాలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని అన్నారు.

## అడవి జంతువుల వల్ల దెబ్బతిన్న పంటలకు

# పరిహారం చెల్లించాలి...

### నేడు ఢిల్లీలో జరిగే ధర్నాను జయ ప్రదం చేయండి... బొంతు రాంబాబు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి



ఖమ్మం/వైరా సెప్టెంబర్ 24 (అక్షరంన్యూస్)

కొణిజర్ల:-దేశ వ్యాపితంగా అడవి జంతువుల వల్ల దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 25 న బుధవారం చల ఢిల్లీనీ జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ పిలుపునిచ్చారు. కొణిజర్ల మండలం గద్దల గూడెం గ్రామం లో సిపిఎం గ్రామ మహా సభ సందర్భంగా జరిగిన రైతు సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ.. పులులు, ఏనుగులు, కోతులు అడవి పందులు, నెమళ్ల వలన పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని అన్నారు. ఈ అభయ అరణ్యాల దగ్గర సాగు చేస్తున్న రైతుల పంటలు పెద్ద ఎత్తున దెబ్బతింటున్నాయనీ అన్నారు. 2018 నుండి ఇప్పటివరకు దేశంలో పులుల వలన 300 మంది పైగా రైతులు చనిపోయారనీ అన్నారు. ఏనుగుల వలన 2,700 మంది రైతులు చనిపోయారనీ అన్నారు. కోతులు వలన కూడా వందలమంది రైతులు చనిపోయారు వీరికి ఎలాంటి పరిహారం కేంద్ర ప్రభుత్వం నుండి రావడం లేదనీ అన్నారు. పంటలు తీవ్రంగా నష్టపోతున్నారనీ అన్నారు. ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంటలను పెట్టుబడి పెట్టి, చేతికి వచ్చిన సమయంలో అడవి జంతువుల వల్ల పంటలకు తీవ్ర నష్టం జరుగుతున్నదని అన్నారు. ఈ పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటల నష్టం తో పాటు మనుషులు కూడా చనిపోతున్నారనీ అన్నారు. కనీస పరిహారం ఇవ్వడం లేదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కోతులు అడవి పందులు, నెమళ్ల వలన పంటలనే మార్పిడి చేసుకుంటున్నారనీ అన్నారు. వీటిపై దేశవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఈనెల 25న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ ధర్నాలు రైతాంగం పంటలు దెబ్బతిన్న వాళ్లు, అడవి జంతువుల వల్ల మరణించిన కుటుంబాలు హాజరు కావాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో గద్దల గూడెం మాజీ సర్పంచ్ పుల్లూరి వెంకటేశ్వరరావు, సిపిఎం గ్రామ కార్యదర్శి తేజావత్ సీతారాములు, చల్లా రాములు, చల్లా వెంకటనారాయణ, రేమల్ల కృష్ణ, హనుమంతు, భూ లక్ష్మి , వంశీ, రవి,ఎర్రగాని కృష్ణ కౌసల్య,తదితరులు పాల్గొన్నారు.


## సెప్టెంబర్ 28న జాబ్ మేళా నిర్వహణ

### .... జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు.

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ -24 అక్షరం న్యూస్‌బీ

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని స్టాఫింగ్ టైటాన్స్ కంపెనీ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 28న శనివారం రోజున ప్రభుత్వ ఐటిఐ కేంద్రం, పెద్దపల్లి నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టాఫింగ్ టైటాన్స్ కంపెనీ హైదరాబాద్ లో 50 టెక్నీషియన్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఏదైనా ఐటిఐ కోర్సు చదివిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 33 ఏళ్ల లోపు ఉండాలని తెలిపారు. ఈ కంపెనీలో చేరిన వారికి వేతనం నెలకు 17 వేలు ఉంటుందని, ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 28న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో ఐటిఐ కేంద్రానికి వచ్చి తమ పేరు నమెదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# డీఎస్సీ ఫలితాల విడుదల ఎప్పుడు..?



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

డీఎస్సీ ఫలితాల విడుదలలో జరుగుతున్న జాప్యంపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. టీచర్లు అవసరం ఉందని చెప్పి హడావుడిగా పరీక్షలు నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఫలితాల విడుదలలో ఎందుకు జాప్యం చేస్తోందని అడిగారు. ఈ మేరకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు.డీఎస్సీని మూడు నెలల పాటు వాయిదా వేసి మెగా డీఎస్సీ నిర్వహించాలని అభ్యర్థులు వేడుకున్నా.. టీచర్లు అవసరముందని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఆఘమేఘాల మీద జులై 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ విధానంలో పరీక్షలను నిర్వహించారు. ఫైనల్ కీ ప్రకటించిన తర్వాత కూడా జనరల్ ర్యాంకింగ్ ప్రకటించడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు ఆర్ఎస్పీ. జనరల్ ర్యాంకింగ్ ఇచ్చి, మెరిట్‌లో ఉన్న అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తే, పిల్లలకు పాఠాలు బోధించే వీలుంటుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. వారం రోజుల్లో డీఎస్సీ ఫలితాలు విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. అలాగే సెప్టెంబర్ 5వ తేదీ వరకు నియామకాలు చేపడుతామని హామీ ఇచ్చారు. కానీ అమలుకు నోచుకోవడం లేదని ఆర్ఎస్పీ మండిపడ్డారు. రాష్ట్ర ఖజానాలోని సొమ్మును కొడంగల్, ఢిల్లీకి తరలించినట్లు అనిపిస్తుంది. అందుకే జీతాలకు డబ్బుల్లేక, గురుకుల టీచర్లకే ఐదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు.. ఇక డీఎస్సీ టీచర్లకు ఎక్కడ్నుంచి తీసుకొచ్చి ఇవ్వాలనే ధోరణిలో ప్రభుత్వం ఉన్నట్లు అనిపిస్తుంది. హైడ్రా పేరుతో అందరి దృష్టి మళ్లించి.. వచ్చే ఏడాది నియామక పత్రాలు ఇవ్వాలని కాంగ్రెస్ సర్కార్ కుట్ర చేస్తున్నట్లు అనిపిస్తుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. అసలు ఈ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు ఎవరు..? ఆయన ఏ ప్రపంచంలో సేదతీరుతున్నారు..? విద్యాశాఖా మంత్రి లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# కేటీఆర్ బలుపు మాటలు తగ్గించుకో..

## సుద్దపూస ముచ్చట్లు ఆపు



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ) చేసిన వ్యాఖ్యలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌గట్టి కౌంటర్ ఇచ్చారు.మంగళవారం మీడియాతో మాట్లాడుతూ. కేటీఆర్ బలుపు మాటలు తగ్గించుకో అంటూ హితవుపలికాడు. "పదేళ్లలో పార్టీ ఫిరాయింపుల కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న నువ్వు నీతులు చెప్తావా. 60కి పైగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలను చేర్చుకున్న నువ్వు కూడా ఫిరాయింపుల గురించి మాట్లాడతవా" అంటూ మండిపడ్డారు.ఆ వెధవన్నర వెధవ ఎవరు.."ఆ నాడు ప్రగతి భవన్‌లో ఎమ్మెల్యేలకు గులాబీ కండువా కప్పి చేర్చుకున్న వెధవ ఎవరు? ఆ నాడు ప్రతిపక్ష ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి ప్రలోభపెట్టి, బెదిరించి చేర్చుకున్న సన్నాసి ఎవరు? ఆ నాడు విపక్ష శాసనసభ్యులతో రాయబారాలు నడిపి ప్రగతి భవన్‌కు తీసుకుపోయిన వెధవన్నర వెధవ ఎవరు? రోజుకో ఎమ్మెల్యేను చేర్చుకుని చివరకు విలీనం అంటు పచ్చి అబద్ధాలు చెప్పిన దగాకోరులు ఎవరు? పార్టీలకు పార్టీలను మింగేసి రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అని నంగనాచి కబుర్లు చెపుతావా? పదేళ్ల పాటు నువ్వు, నీ అయ్య ప్రదర్శించిన అతి తెలివిని తెలంగాణ జనం చూశారు" అంటూ విరుచుకుపడ్డారు.తెలంగాణలో నూకలు చెల్లే రోజులు దగ్గర్లోనే.."తెలంగాణలో సిగ్గు, లజ్జ, మర్యాద లేని బతుకులు కల్వకుంట్ల కుటుంబానివి. మీ ఫిరాయింపుల బాగోతాలు రాష్ట్ర ప్రజలకు తెలుసు. కేటీఆర్ నీ సుద్దపూస ముచ్చట్లు ఆపు. కోర్టు పరిధిలో ఉన్న అంశంపై కేటీఆర్ పదే పదే ఎందుకు మాట్లాడుతున్నాడు? ప్రజలు ఛీ తక్కరించినా రోజు ఏదో ఒక వంకతో మీడియా కోసం సొల్లు వాగుడు వాగుతున్నవు? లోక్‌సభ ఎన్నికల్లో జీరో చేసినా నీకు, నీ అయ్య కు బుద్ధి రాలేదు. తెలంగాణలో నీకు నూకలు చెల్లే రోజులు చాలా దగ్గరలోనే ఉన్నాయి. మాకు ముఖ్యమంత్రిని ఆడిపోసుకోవడమే నీ దొంగల ముఠాకు పనిగా మారింది. ఎమ్మెల్యేలు మోసం చేశారని వేమన శతకాలు చదువుతున్నవా కేటీఆర్. పదేళ్లలో నువ్వు ఫిరాయింపు ఎమ్మెల్యేలతో చేయించింది ఏమిటి? నువ్వు చేస్తే సంసారం... పక్క వాళ్ళు చేస్తే వ్యభిచారమా? ఉప ఎన్నికలు వస్తాయని మాట్లాడుతున్నావు.. ఇప్పటికే వచ్చిన ఎన్నికల్లో నువ్వు చేసింది ఏమిటి? అసెంబ్లీలో ఓడించాం, పార్లమెంట్‌లో చిత్తు చిత్తు చేశాం.. కంటోన్మెంట్ బై ఎలక్షన్ నిన్ను అడ్రస్ లేకుండా చేశాం.. ఉప ఎన్నికలు వస్తే నిన్ను, నీ పార్టీని అడ్రస్ లేకుండా చేస్తాం. కేటీఆర్.. ఈ సారి మాట్లాడేటప్పుడు నాలుక, ఒళ్ళు దగ్గర పెట్టుకో" అంటూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.

# అనగనగా ఓ చిట్టి నాయుడు..

## ఆయనకు ఏడుగురు అన్నదమ్ముళ్లు..



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులు రాష్ట్రంలో ఎక్కడికక్కడ స్వైరవిహారం చేస్తూ.. అందినకాడికి దోచుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సీఎం ఘాతుకాలు, ఆయన కుటుంబ సభ్యులు చేస్తున్న భూ దందాలు, సెటిల్‌మెంట్లు, హైడ్రా పేరు మీద వసూళ్లతో రాష్ట్రం అవినీతిమయంగా మారిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.%చిట్టి నాయుడు కథ ఎందుకు చెప్తున్నా అంటే(సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి).. ఆదిలాబాద్‌కు చెందిన ఒక సీనియర్ నాయకురాలు నాలుగైదు నెలల కింద వచ్చి శేరిలింగంపల్లి ఎమ్మెల్యేకు ఫోన్ చేయాలని అడిగారమె. మావోడు అయ్యప్ప సొసైటీలో ఒక బిల్డింగ్ కడుతున్నడు.. జీహెచ్ఎంసీ వాళ్లు ఆపుతున్నారట.. ఎమ్మెల్యే చెప్తే అయిపోతదట.. అని ఆమె చెప్పారు. అప్పుడు మన పార్టీలోనే ఉండే.. ఇక నేను ఎమ్మెల్యేకు ఫోన్ చేశాను. సార్ జీహెచ్ఎంసీ కాదు.. అయ్యప్ప సొసైటీలో తిరుపతి రెడ్డి ట్యాక్స్ నడుస్తోంది.. 500 గజాల లోపల అయితే ఒక్కో స్లాబ్‌కు 10 లక్షలు, 1000 గజాల లోపు అయితే 18 లక్షలు ఇవ్వాలని జీహెచ్ఎంసీ వాళ్లే చెబుతున్నారని మీ ఎమ్మెల్యేనే చెప్పారు. లేకపోతే కూలగొడుతాం అని చెప్పినట్లు చెప్పారు. మాదాపూర్‌లోనే తిరుపతి రెడ్డి ఆఫీసు ఉంది.. రోజుకు 200 మంది కనబడుతున్నారని చెప్పారు. చిట్టి నాయుడు గారి ఏడుగురు అన్నదమ్ముల రాజ్యం నడుస్తుందని మీ ఎమ్మెల్యేను చెప్పిండు అని కేటీఆర్ గుర్తు చేశారు. అనగనగా..ఓ చిట్టి నాయుడు గారూ.. ఆ చిట్టి నాయుడు గారికి ఏడుగురు అన్నదమ్ముళ్లు.. ఇక తల ఓ దిక్కు పంచుకున్నరు. తిరుపతి రెడ్డి అయ్యప్ప సొసైటీ మీద పడ్డడు. కొండల్ రెడ్డి గుట్టలు, కొండల మీద పడ్డడు. జగదీశ్ రెడ్డికి సడెన్‌గా వెయ్యి కోట్లు వచ్చాయ్. ఆయన తెలంగాణలో ఓ వెయ్యి కోట్ల పెట్టుబడి పెడుతడంట. ఇంకో బామ్మర్దికి 1337 కోట్ల కాంట్రాక్ట్ సీఎం తన డిపార్ట్‌మెంట్‌లో ఇచ్చారు. ఎక్కడికక్కడ స్వైర విహారం చేస్తున్నారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ ఢమాల్ అయింది. ఎందుకు ఢమాల్ అయిందంటే.. ఈ సీఎం ఘాతుకాలు, కుటుంబం చేస్తున్న భూ దందాలు, సెటిల్‌మెంట్లు, హైడ్రా పేరు మీద వసూళ్లు.. సీఎం ఏం సంబుర పడుతున్నారంటే.. బుగ్గకారు దొరికిందని.. పైన రాహుల్ గాంధీ పిలుస్తుండని.. 22 సార్లు ఢిల్లీకి పోయి వచ్చిండు.. అది పెద్ద గొప్ప పని. ఈ 9 నెలల కాలంలో ఒక్క కొత్త పథకం లేదు. పెన్షన్లు పెంచలేదు.

# కాళేశ్వరం డిజైన్లు,?

# డ్రాయింగ్‌లు ఎవరు తయారు చేశారు?

హైదరాబాద్: (అక్షరంన్యూస్)



కాళేశ్వరంపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట ఇంజినీర్లు, మాజీ ఇంజినీర్లు మంగళవారం విచారణకు హాజరయ్యారు. ఉన్నతాధికారులకు తెలియకుండా ఈఈ తిరుపతిరావు ఏజెన్సీలకు రూ.1,600 కోట్ల బ్యాంకు గ్యారంటీలు ఇచ్చినట్టు ఇంజినీర్లు తెలిపారు.బ్యాంకు గ్యారెంటీలను ఏజెన్సీలకు ఇచ్చే ముందు అండర్ టేకింగ్ ఏజెన్సీల నుంచి ఏమైనా తీసుకున్నారా అని కమిషన్ ఇంజినీర్లను ప్రశ్నించింది. ఈఎన్సీ కార్యాలయంలో జరిగిన సమావేశం మినిట్స్ అనుసరించకుండానే విడుదల చేసినట్టు వారు తెలిపారు. ఆనకట్టల వద్ద డ్యామేజ్‌కు గల కారణాలను కమిషన్ అడిగి తెలుసుకుంది. అనుకున్నదానికంటే ఎక్కువ వరద రావడం వల్లే సీసీ బ్లాక్‌లు దెబ్బతిన్నట్టు ఇంజినీర్లు తెలిపారు. 2022 జులైలో వచ్చిన భారీ వరదల కారణంగా సీసీ బ్లాక్‌లు దెబ్బతిన్నట్లు వెల్లడించారు. డ్యామేజి జరిగిన వెంటనే ఏజెన్సీలకు లేఖలు రాసినట్లు కమిషన్‌కు వివరించారు.డిజైన్లు, డ్రాయింగ్‌లు ఎవరు తయారు చేశారని కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ ప్రశ్నించగా.. వ్యాప్కోస్ సంస్థ తయారు చేసిందని సమాధానమిచ్చారు.

# రైతుల పంటలు

# ఎండినాకా నీళ్ళు ఇస్తారా?

## ఇరిగేషన్ ఆఫీసర్లపై మంత్రి తుమ్మల, పొంగులేటి ఫైర్

## పాలేరు ఎడమ కాల్వ యూటీ పనులను వేర్వేరుగా పరిశీలించిన మంత్రులు



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులు ఆలస్యంగా జరుగుతుండటంతో ఇరిగేషన్? శాఖ ఆఫీసర్లపై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం ఉదయం తుమ్మల, రాత్రి మంత్రి పొంగులేటి ఆకస్మికంగా అండర్ టన్నెల్ (యూటీ) పనులను పరిశీలించారు. 20 రోజుల పాటు పనులు సాగదీయడం ఏంటని, సకాలంలో నీటిని ఎందుకు ఇవ్వలేకపోతున్నారని మంత్రి తుమ్మల ఇరిగేషన్ సీఈ విద్యాసాగర్‌ను ప్రశ్నించారు. రైతుల పంటలు ఎండినాకా నీళ్లలు ఇస్తారా అంటూ ఫైర్ అయ్యారు.నీటి విడుదలలో జాప్యం చేసిన ఆఫీసర్లపై రిపోర్టు ఇవ్వాలని కలెక్టర్? ముజామ్మిల్ ఖాన్‌కు ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి మంగళవారం పంటలకు నీళ్లు అందించాలన్నారు. పనులు చేసే ప్రాంతంలో లైటింగ్ సరిపడేంత లేకపోవడం గమనించిన లైట్లు ఏర్పాటు చేయాలని మంత్రి పొంగులేటి చెప్పారు. పనులు ఆశించిన మేరకు పురోగతిలో లేకపోవడంతో ఆయన ఎస్?ఈ నర్సింగరావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఈ విద్యాసాగర్, ఎస్ఈ నర్సింగరావు,ఈఈలు మంగళపూడి వెంకటేశ్వర్లు, అనన్యా, డీఈ రమేశ్??రెడ్డి, మధు పాల్గొన్నారు.విలీన గ్రామాల అభివృద్ధికి చర్యలు.. ఖమ్మం నగరంలోని విలీన గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ అల్లీపురంలో రూ. 35 లక్షలతో సీసీ రోడ్డు పనులకు మంత్రి సోమవారం శంకుస్థాపన చేశారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా రోడ్లను విస్తరిస్తున్నట్టు తెలిపారు.దేవరపల్లి, రాజమండ్రి, అమరావతి, విజయవాడ జాతీయ రోడ్లు త్వరలో వస్తాయని, వీటి ద్వారా ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మున్సిపల్? ఈఈ కృష్ణలాల్, సహాయ కమిషనర్ సంపత్ పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు రానివ్వొద్దు..నగరంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్?లో ఛాంబర్ లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,

# ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం..



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

ఓటుకు నోటు ఈడీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేసు విచారణకు హాజరు కావాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీచేసింది.ఈ రోజు జరిగిన విచారణకు మత్తయ్య ఒక్కరే హాజరయ్యారు. రేవంత్ రెడ్డి, ఉదయ్ సింహ, వేం కృష్ణ కీర్తన్, సండ్ర వెంకట వీరయ్య, సెబాస్టియన్ హాజరు కాలేదు. ఈడీ కేసు విచారణలో నిందితులు హాజరు కాకపోవడంపై నాంపల్లి ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఈ రోజు విచారణకు మినహాయింపు ఇచ్చేందుకు అంగీకరించింది. తదుపరి విచారణకు తప్పకుండా హాజరుకావాల్సిందేనని స్పష్టం చేసింది. వచ్చేనెల 16వ తేదీకి విచారణను వాయిదా వేసింది. ఆ రోజు సీఎం రేవంత్ సహా నిందితులు అందరూ కోర్టుకు హాజరు కావాలని స్పష్టం చేసింది.

ఇదీ నేపథ్యం.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని నామినేటెడ్ ఎమ్మెల్సీ స్టీపెన్ సన్‌కు రేవంత్ రెడ్డి డబ్బులు ఎర చూశారని ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో రేవంత్ రెడ్డి టీడీపీలో ఉన్నారు. ఏసీబీ కేసు నమోదు చేయడంతో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లారు. తర్వాత బెయిల్ రావడంతో బయటకు వచ్చారు. ఏసీబీ అధికారులు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసే సమయంలో ఆయన వద్ద ఉన్న బ్యాగులో రూ.50 లక్షల నగదు ఉంది. ఆ నగదు అక్రమంగా చలామణి జరిగిందని ఏసీబీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి రిఫర్ చేసింది. ఓటుకు నోటు కేసులో ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈడీ విచారణ.. ఓటుకు నోటు కేసులో ఏసీబీ విచారణతోపాటు ఈడీ విచారణ కూడా జరుగుతోంది. ఏసీబీ కేసును ఇతర రాష్ట్రానికి బదిలీ చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ కేసును విచారించిన సర్వోన్నత న్యాయస్థానం మరో రాష్ట్రానికి బదిలీ చేసేందుకు అంగీకరించలేదు. తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి సీఎం అయినందున కేసు దర్యాప్తు విషయంలో జోక్యం చేసుకోవద్దని రేవంత్ రెడ్డికి స్పష్టం చేసింది. ఓటుకు నోటు కేసులో జెరూసలెం మత్తయ్య ఒక్కరే ఏసీబీ కేసు, ఈడీ కేసులో విచారణకు హాజరవుతున్నారు. మిగతా నిందితులు గైర్హాజరు అవుతున్నారు. విచారణ మినహాయింపు కోరుతూ పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. ఈడీ కేసులో నాంపల్లి కోర్టు తాజా ఆదేశాలతో అక్టోబర్ 16వ తేదీన ఏం జరగనుందనే ఉత్కంఠ నెలకొంది.



# హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం  వాతావరణశాఖ హెచ్చరించింది. సుచిత్ర, గుండ్లపోచంపల్లి, బహదూర్‌పల్లి, సూరారం, కొంపల్లి, చింతల్, కండ్లకోయ, కృష్ణాపూర్, దుండిగల్, డబిల్‌పూర్ తదితర ప్రాంతాల్లో ఇప్పటికే వర్షం కురుస్తోంది.కరీంనగర్, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి జిల్లాల్లో కాసేపట్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు రోజులు భారీ వర్షాలు.. రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం గంటకు 40 నుంచి 50 కి.మీ, గురువారం 30 నుంచి 40 కి.మీ వేగంతో అక్కడక్కడ గాలులు వీచే అవకాశం ఉందని ప్రకటించింది. మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఉత్తరాంధ్ర- దక్షిణ ఒడిశా తీరం వద్ద పశ్చిమ మధ్య బంగాళాఖాతం దాని పరిసర వాయువ్య బంగాళాఖాతంలో

# జులై 3న రెండు ఐపీఓలు.. రూ.2,700 కోట్ల సమీకరణ




దిల్లీ: ఎంక్యూర్ ఫార్మా ఐపీఓ జులై 3-5 మధ్య జరగనుంది. ధరల శ్రేణిని రూ.960-1,008గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద రూ.1,952 కోట్లు సమీకరించనుంది.కొత్తగా రూ.860 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.1,152 కోట్లు విలువ చేసే షేర్లు విక్రయించనుంది. మదుపర్లు కనీసం రూ.14,112తో 14 షేర్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ, జెఫరీస్ ఇండియా, యాక్సిస్ క్యాపిటల్, జేపీ మోర్గాన్ ఇండియా ఈ ఐపీఓకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. ఈ ఐపీఓలో ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా కొన్ని షేర్లను రిజర్వ్ చేశారు. అర్హత గల సంస్థాగత మదుపర్లకు 50 శాతం, రిటైల్ మదుపర్లకు 35 శాతం, సంస్థాగతేతర మదుపర్లకు15 శాతం షేర్లను కేటాయించారు. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగిస్తామని ఎంక్యూర్ ఫార్మా తెలిపింది. పుణె కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ వివిధరకాల ఔషధాల అభివృద్ధి, తయారీ, మార్కెటింగ్ వంటి కార్యకలాపాలు చేపడుతోంది. బన్సల్ వైర్ ఐపీఓ..స్టీల్ వైర్ల తయారీ సంస్థ బన్సల్ వైర్ ఇండస్ట్రీస్ సైతం జులై 3-5 మధ్య ఐపీఓకి రాబోతోంది. రూ.745 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. షేరు ధరల శ్రేణిని రూ.243-256గా నిర్ణయించింది. ఈ ఐపీఓ పూర్తిగా కొత్త షేర్ల జారీ ద్వారానే జరుగుతోంది. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి షేర్లు అందుబాటులో లేవు. మదుపర్లు కనీసం రూ.14,848తో 58 షేర్లకు బిడ్లు దాఖలు చేయాలి. ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్, డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్ ఈ ఐపీఓకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఉన్నాయి. ఈ ఐపీఓలో సమీకరించిన నిధులతో కంపెనీ కొత్తరకం వైర్ల తయారీలోకి ప్రవేశించే యోచనలో ఉంది. అందుకనుగుణంగా దాద్రీలోని తయారీకేంద్రంలో మార్పులు చేయనుంది. అర్హతగల సంస్థాగత మదుపర్లకు 50 శాతం, రిటైల్ మదుపర్లకు 35 శాతం, సంస్థాగతేతర మదుపర్లకు (%చీ××ం%) 15 శాతం షేర్లను కేటాయించారు. ఈ కంపెనీ హై కార్బన్ స్టీల్ వైర్, మైల్డ్ స్టీల్ వైర్, స్టెయిన్‌లెస్ స్టీల్ వైర్.. ఇలా మూడు విభాగాల్లో వైర్లను తయారుచేసి ఎగుమతి చేస్తోంది.

# బిజినెస్


## 21 లక్షల కోట్లకు రిలయన్స్ మార్కెట్ క్యాప్.. తొలి భారతీయ కంపెనీగా చరిత్ర




దిల్లీ: ముకేశ్ అంబానీ నేతృత్వంలోని ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరోసారి అరుదైన ఘనత సాధించింది.మార్కెట్ విలువ పరంగా రూ.21 లక్షల కోట్లతో సరికొత్త మైలురాయిని చేరుకుంది. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ కంపెనీగా రిలయన్స్ నిలిచింది. శుక్రవారం మార్కెట్ ప్రారంభంలోనే కంపెనీ షేరు సరికొత్త గరిష్ఠాన్ని తాకింది. ఒకానొక సమయంలో కంపెనీ షేరు విలువ 1.69శాతం ఎగబాకి రూ.3,129కి చేరుకోవడంతో మార్కెట్ విలువ పెరిగింది. దీంతో రిలయన్స్ ఈ ఘనత సొంతం చేసుకుంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి స్టాక్ విలువ ఇప్పటివరకు 20శాతానికి పైగా పెరిగింది. తన టారిఫ్‌లను పెంచనున్నట్లు టెలికాం సంస్థ రిలయన్స్ జియో గురువారం ప్రకటించింది. ఒక్కో ప్లాన్ మీద కనిష్ఠంగా 12.5 శాతం నుంచి గరిష్ఠంగా 25 శాతం వరకు పెంచింది. కొత్త రీఛార్జి ప్లాన్లనూ తీసుకొచ్చింది. కొత్త టారిఫ్ అమలు నాటి నుంచి రోజుకు 2 జీబీ కంటే ఎక్కువ డేటా ఇచ్చే ప్లాన్లలో మాత్రమే అపరిమిత 5జీ డేటా సౌకర్యం ఉంటుందని వెల్లడించింది. ఈ కొత్త ధరలు జులై 3 నుంచి అమల్లోకి వస్తాయి. ఈ ప్రకటనతో షేర్లు పుంజుకున్నాయి. అదే సమయంలో బ్రోకరేజ్ సంస్థలు కూడా సానుకూల రేటింగ్‌లు ఇవ్వడం రిలయన్స్‌కు కలిసొచ్చింది.

# క్రోమ్‌లో కొత్త ఫీచర్లు.. ఎలా ఉపయోగపడనున్నాయంటే?

బ్రౌజర్ అంటే చాలామందికి వెంటనే గుర్తొచ్చేది గూగుల్ క్రోమ్. మెరుగైన సెర్చ్ అనుభవాన్ని అందించడం కోసం గూగుల్ ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లను జోడిస్తుంటుంది. తాజాగా కొన్ని కొత్త ఫీచర్లను పరిచయం చేస్తున్నట్లు గూగుల్ తన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది.21 లక్షల కోట్లకు రిలయన్స్ మార్కెట్ క్యాప్.. తొలి భారతీయ కంపెనీగా చరిత్రక్రోమ్‌లో తీసుకొచ్చిన కొత్త ఫీచర్లివేక్రోమ్ ఏదైనా రెస్టరంట్ కోసం వెతికే సమయంలో బ్రౌజర్ మీ సమయాన్ని ఆదా చేస్తుంది. ఉదాహరణకు.. మీరు ఏదైనా రెస్టారంట్ కోసం సమాచారం వెతుకుతుంటే సెర్చ్ బార్ దగ్గర కొత్తగా మూడు కొత్త షార్ట్‌కట్ బటన్‌లు కనిపిస్తాయి. వాటి సాయంతో ఆ రెస్టరంట్ ఫోన్ నంబర్, రూట్ మ్యాప్, రివ్యూస్ సింగిల్ క్లిక్‌తో తెలుసుకోవచ్చు. ఈ ఫీచర్ ప్రస్తుతం ఆండ్రాయిడ్ యూజర్లకు మాత్రమే అందుబాటులో ఉంది. రానున్న రోజుల్లో ఐఫోన్ యూజర్లు వినియోగించకోవచ్చు.గూగుల్ మెటీరియల్ యూ డిజైన్ లాంగ్వేజ్‌కు అనుగుణంగా టాబ్లెట్లలోని క్రోమ్ బ్రౌజర్‌లో అడ్రస్ బార్‌ను రీడిజైన్ చేశారు. సెర్చ్ చేస్తున్న సమయంలోనూ యూజర్లకు సెర్చ్ బార్ కిందనే డ్రాప్ డౌన్ కనిపిస్తుంది. అందులో ఇటీవల చూసిన వెబ్‌సైట్లు, మీరు వెతుకుతున్న విషయానికి సంబంధించిన ఇతర అంశాలు కనిపిస్తాయి. ఆండ్రాయిడ్ యూజర్లకు మాత్రమే అందుబాటులో ఉన్న ట్రెండింగ్ సెర్చెస్ ఫీచర్‌ను ఇప్పుడు ఐఫోన్‌లోకి తీసుకొచ్చారు. యాపిల్ యూజర్లు కూడా సెర్చ్ బార్‌పై క్లిక్ చేస్తే ప్రస్తుతం ఆ ప్రాంతంలో ట్రెండింగ్‌లో ఉన్న అంశాల జాబితా కనిపిస్తుంది. డిస్కవర్ ఫీడ్‌లో కొత్తగా లైవ్ స్పోర్ట్స్ కార్డ్‌లు కనిపించనున్నాయి. మీరు గతంలో వెతికిన విషయాలకు సంబంధించిన వార్తలు, స్పోర్ట్స్ కార్డులు ఇందులో కనిపిస్తాయి. మూడు చుక్కలను మెనూని ఉపయోగించి డిస్కవర్ ఫీచర్‌ని కస్టమైజ్ చేసుకోవచ్చు.రైళ్లు, బస్సు వేళలకు సంబంధించిన షెడ్యూల్ వివరాలను ఇకపై క్రోమ్ సెర్చ్‌లో పొందొచ్చు. సెర్చ్ బార్‌లో షెడ్యూల్ అని టైప్ చేయగానే.. మీరున్న ప్రాంతానికి చెందిన రవాణా సర్వీసుల షెడ్యూల్ వెబ్‌సైట్ సజెషన్స్‌లో వస్తుంది.గమనిక: ఈ ఫీచర్లు ఇంకా అన్ని ప్రాంతాల వారికి, యూజర్లకు అందుబాటులోకి రాలేదు. ప్రయోగాత్మకంగా కొంతమందికే ఈ ఫీచర్లు పని చేస్తున్నాయి. త్వరలో గూగుల్ పూర్తిస్థాయిలో ఈ సదుపాయాలను అందిస్తుంది.




# ఆరోగ్యం- మహాభాగ్యం

## చెట్టినాడ్ ప్రాన్స్ మసాలా

**కావలసినవి:** శుభ్రం చేసిన రొయ్యలు: అరకేజీ, దాల్చిన చెక్క: చిన్న ముక్క, యాలకులు: రెండు, ఉల్లిపాయలు: రెండు, టొమాటోలు: రెండు, ఉప్పు: తగినంత, నూనె: పావుకప్పు, కరివేపాకు రెబ్బలు: నాలుగు, సోంపు: చెంచా, మిరియాలు: రెండు చెంచాలు, జీలకర్ర: చెంచా, ఎండుమిర్చి: నాలుగు, దనియాలు: చెంచా, పసుపు: అరచెంచా, అల్లంవెల్లుల్లి పేస్టు: రెండు చెంచాలు.

**తయారీ విధానం:** ముందుగా స్టవ్‌మీద కడాయిని పెట్టి సోంపు, మిరియాలు, జీలకర్ర, ఎండుమిర్చి, దనియాలు వేయించుకుని తీసుకోవాలి. ఈ మసాలా దినుసుల్ని మిక్సీలో వేసుకుని పావుకప్పు నీళ్లు పోసి మెత్తని పేస్టులా చేసుకుని ఇందులో అల్లంవెల్లుల్లి పేస్టు, పసుపు వేసి కలపాలి. ఇప్పుడు స్టవ్‌మీద కడాయిని పెట్టి నూనె వేసి దాల్చినచెక్క, యాలకులు, కరివేపాకు వేయించుకుని ఉల్లిపాయముక్కలు వేయాలి. అవి ఎర్రగా వేగుతున్నప్పుడు టొమాటో గుజ్జు వేసి కలపాలి. టొమాటో గుజ్జు మగ్గాక పావుకప్పు నీళ్లు పోసి, చేసిపెట్టుకున్న మసాలా, తగినంత ఉప్పు వేసి కలిపి అయిదు నిమిషాలయ్యాక రొయ్యల్ని వేయాలి. అన్నింటినీ కలిపి కూర దగ్గరకు అవుతున్నప్పుడు స్టవ్‌ని కట్టేయాలి.



## జాగ్రత్తగా లేకపోతే ఈ సమస్యలు తప్పవు!



లైంగిక హింస, సురక్షితమైన గర్భనిరోధక సాధనాలు/పద్ధతులు పాటించకపోవడం.. ఇలా కారణమేదైనా అవాంఛిత గర్భం దాల్చడం, సమాజానికి/కుటుంబానికి భయపడి గుట్టు చప్పుడుకాకుండా ఇంట్లోనే తమకు తామే అబార్షన్ చేసుకునే మహిళల సంఖ్య నానాటికీ పెరుగుతోందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే ఇలాంటి అసురక్షితమైన అబార్షన్ల కారణంగా ఏడాదికి సుమారు యాభై వేల మంది మహిళలు మృత్యువాత పడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది. అంతేకాదు.. ఇలాంటి స్వీయ వైద్యం భవిష్యత్తులో సంతానలేమితో పాటు ఇతర ప్రాణాంతక ఇన్ఫెక్షన్లకూ కారణమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో అసురక్షితమైన అబార్షన్ల కారణంగా ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తుతాయో తెలుసుకుందాం రండి..

**ఇన్ఫెక్షన్‌తో సంతానలేమి!**

ఇంట్లోనే అబార్షన్ చేసుకునే క్రమంలో మాత్రలు వాడడం, లేదంటే ఇతర పరికరాల్ని ఉపయోగించడం వల్ల గర్భాశయం పూర్తిగా శుభ్రపడకపోవచ్చు. తద్వారా అధిక రక్తస్రావం, జననాంగాల్లో ఇన్ఫెక్షన్.. వంటి తీవ్ర సమస్యలు తలెత్తచ్చు. ఇది క్రమంగా గర్భా శయం వరకు పాకి సంతానలేమికి సైతం దారితీసే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. అంతేకాదు.. ఇన్ఫెక్షన్ మూలంగా రక్తం కలుషితమవడం, ఇది శరీరమంతా పాకి ప్రాణ సంకటం కావచ్చని హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఇలాంటి అసురక్షిత గర్భ స్రావాలకు పూర్తి దూరంగా ఉండడం మంచిదని చెబుతున్నారు.

**అధిక రక్తస్రావంతో ముప్పు!**

స్వీయ అబార్షన్లు అధిక రక్తస్రావానికి దారితీసే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. దీన్నే పేర్కొంటున్నారు. ఇలాంటి అసురక్షిత పద్ధతుల వల్ల ఒక్కోసారి రక్తనాళాలు డ్యామేజ్ అయి అంతర్గత రక్తస్రావం అయ్యే ప్రమాదమూ ఉందంటున్నారు. ప్రాణాల మీదకు వచ్చే దాకా ఈ సమస్యను గుర్తించలేం. అలాగే గర్భస్రావం చేసుకోవడమంటే బలవంతంగా నెలసరిని ప్రారంభించడమే! ఈ క్రమంలో అయ్యే బ్లీడింగ్‌ని అదుపు చేయడం కష్టమే అంటున్నారు నిపుణులు. ఇలా ఈ రెండు పద్ధతుల కారణంగా ఎక్కువ మొత్తంలో రక్తం బయటికి వెళ్లిపోయి రక్తహీనత తలెత్తడంతో పాటు అవయవాలకు రక్తం, ఆక్సిజన్ అందక అవి దెబ్బతినడం, ఒక్కోసారి ప్రాణాలకూ ముప్పు వాటిల్లచ్చని చెబుతున్నారు.

**మోతాదుకు మించితే విషమే!**

స్వీయ అబార్షన్లలో భాగంగా కొంతమంది హెర్బల్ పద్ధతుల్ని అనుసరిస్తుంటారు. ఇవి సహజసిద్ధమైనవే కాబట్టి ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవన్నది వారి భావన. అయితే వీటివల్ల కూడా పలు తీవ్ర అనారోగ్యాలు తప్పవంటున్నారు నిపుణులు. మోతాదుకు మించి వీటిని తీసుకోవడం వల్ల అవి మేలు చేయడానికి బదులు విషపూరితంగా మారే ప్రమాదమే ఎక్కువంటున్నారు. ఈ క్రమంలో వీటిలోని అదనపు టాక్సిన్లు, ఇతర సమ్మేళనాలను వేరుచేసి తొలగించే క్రమంలో కాలేయంపై అధిక ఒత్తిడి పడుతుంది. తద్వారా అది డ్యామేజ్ అవడం లేదంటే పూర్తిగా దెబ్బతినే ప్రమాదమూ లేకపోలేదట!

## ఈ చెట్టుకు ఆడతోడు కావాలి!

మనుషులకు తోడు అవసరం కాబట్టి- పెళ్లీడుకొచ్చిన మగపిల్లలకు తగిన అమ్మాయిలను ఇంట్లో వాళ్లు వెతికి పెట్టడం సహజం. అయితే ఎప్పుడైనా చెట్లకి తోడును వెతకడం చూశారా!!ఇంగ్లండ్‌లోని సౌతాంప్టన్ యూనివర్సిటీకి వెళితే తోడును కోరుకునే చెట్టునూ, అందుకోసం వెతికే శాస్త్రవేత్తలనూ మనం చూడొచ్చు. చాలా ఏళ్ల క్రితం దక్షిణాఫ్రికాలోని నోయే అడవిలో మొదటిసారి 'ఎన్‌సెపలోటాస్ వూడి' అనే చెట్టును కనుగొన్నారు శాస్త్రవేత్తలు. పర్యావరణానికి మేలు చేసే వూడీ వృక్షాలను చాలానే గుర్తించారు కానీ అవన్నీ మగవే.

ఎక్కడా ఆడ చెట్టు ఆనవాళ్లు దొరకలేదు.అయితే ఇప్పుడా మగచెట్లు అంతరించిపోయే దశకు రావడంతో శాస్త్రవేత్తలు వాటికి తోడును వెతికే పనిలో పడ్డారు. అందుకోసం సౌతాంప్టన్ యూనివర్సిటీ సాయం తీసుకుని ప్రపంచంలోని అడవులన్నీ జల్లెడ పడుతున్నారు. డ్రోన్ కెమెరాలను రంగంలోకి దించి వీడియోలూ, ఫొటోలూ తీయిస్తున్నారు. ఏఐ సాయంతో వాటిలో ఎక్కడైనా ఆడ వూడీ ఆనవాళ్లు కనిపిస్తాయేమోనని వెతుకుతున్నారు. వూడీకి పెద్ద కష్టమే వచ్చిపడింది కదూ!



# పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలి





- ఐసిడిఎస్ ఏసీడీపీవో ఉదయశ్రీ.
- పోషక ఆహార పదార్థాలపై అవగాహన..
- ఘనంగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు..
- పిల్లలకు అన్నప్రసన, అక్షరాభ్యాసాలు...

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్):** గర్భిణులు, బాలింతలు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ ఏసీడీపీవో ఉదయశ్రీ సూచించారు. మంగళవారం తిరుమలాయపాలెం మండల పరిధిలోని బచ్చోడు గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో కాకరవాయి, సుబ్లేడ్ సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ ఆధ్వర్యంలో పోషకాహార మహెూత్సవాలను నిర్వహించి పోషకాహార పదార్థాలపై అవగాహన కల్పించారు. సామూహిక సీమాంతాలు, పిల్లలకు అన్నప్రసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో ఉదయశ్రీ మాట్లాడుతూ..గర్భిణులు, బాలింతలు పోషక విలువ లు గల ఆహారాన్ని తీసుకుంటే బిడ్డ ఎదుగుదల బాగుంటుందన్నారు. పాలు, గుడ్డు ఆకు కూరలు, పప్పు దినుసులు వంటి ఆహార పదార్థాలను తీసుకుంటే తల్లిబిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో సుబ్లేడ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వసుంధర,మాధవి,సుబ్లేడు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, అంగన్వాడీ టీచర్లు మంజుల, సుహాసిని, సరిక, గాయత్రి, పుష్ప, సునీత, కాకరవాయి, సుబ్లేడు, సెక్టార్ల అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్స్, గ్రామస్తులు,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి




**- శిక్షణా తరగతుల బ్రోచర్ ఆవిష్కరణలో ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 24 /అక్షరం న్యూస్ :** జర్నలిజం పట్ల ఆసక్తితో పాత్రికేయ వృత్తి లోకి వచ్చిన ప్రతి జర్నలిస్టు వృత్తి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఏ ఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్ అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 26, 27 తేదీలలో భద్రాచలం పట్టణంలో నిర్వహించే పాత్రికేయుల వృత్తి శిక్షణ తరగతుల కరపత్రలను మంగళవారం ఆయన చాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిజం వృత్తి బాధ్యతాయుతం అయిందని అన్నారు. జర్నలిస్టు రాసే ప్రతి వార్త సమాజానికి అద్దం పట్టేలా ఉండాలని, మానవీయ కోణమైన వార్తలు, పరిశోధనాత్మక వార్తలతో నే జర్నలిజం విలువలు పెంచుతుందన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పూదోట సూరిబాబు, గుండెబోయిన వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు డి. రవికుమార్, జిల్లా నాయకులు పుష్పగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్‌డబ్ల్యూజె జాతీయ సమావేశాలను జయప్రదం చేయండి



**- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి**

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 24/ అక్షరం న్యూస్ :** ఈనెల 28, 29, 30 తేదీలలో ఐ ఎఫ్ డబ్ల్యూ జె జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ లోని మధుర ( బృందావన్)లో జరిగే జాతీయ సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ సదస్సు ను విజయవంతం కోరుతూ మంగళవారం దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో జరిగిన యూనియన్ సమావేశాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ ఎఫ్ డబ్ల్యూ జే జర్నలిస్ట్ యూనియన్ కి అనుబంధ సంఘంగా కొనసాగుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ జాతీయ, రాష్ట్ర, జిల్లా బాధ్యులు అధిక సంఖ్యలో జాతీయ మహాసభలకు హాజరు కావాలన్నారు. జాతీయ మహాసభలలో నేషనల్ కన్ఫడరేషన్ ఆఫ్ న్యూస్ పేపర్, న్యూస్ ఏజెన్సీస్, ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం కూడా జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సమావేశాలలో చర్చించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియను మీడియా కౌన్సిల్ గా మార్పు, డిజిటల్ మీడియా సోషల్ మీడియా ఎదుర్కొంటున్న సమస్యలు, జాతీయ పెన్షన్ విధానం, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర అంశాలను చర్చించడం జరుగుతుందన్నారు. జాతీయ సమావేశాలు విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పూదోట సూరిబాబు, గుండెబోయిన వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు డి రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు తోట మల్ల రమణ మూర్తి, నాయకులు పుష్పగిరి, అలవాల రాజా, వై గణపతి, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం సమస్యలపై మరో పోరాటం తప్పదు



**- ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాల్సిందే.**
**- ప్రభుత్వ భూముల పరిరక్షణకై భద్రాచలంలో కూడా హైడ్రాను అమలు చేయాలి.**
**- ఏజెన్సీ ప్రాంత గిరిజనులు మోసపోతున్నారు.**
**- పోలవరం నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీని అందించాలి.**
**- భద్రాచలం నియోజకవర్గం కోఆర్డినేటర్ లుగా పూనెం ప్రదీప్ కుమార్, ఆర్ రామారావు ల నియామకం.**
**- టీజేఎస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర రావు.**

**భద్రాద్రి కొత్తగూడెం/భద్రాచలం/ సెప్టెంబర్ 24/ అక్షరం న్యూస్ :** భద్రాచలం నియోజకవర్గం లో ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో టిజెఎస్ పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తు పోరాటాలు నిర్వహించనున్నట్లు టి జె ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు తెలిపారు. మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా భద్రాచలం విచ్చేసిన ఆయన తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమ నాయకులు తిప్పన సిద్ధులు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాల్సిందేనని స్పష్టం చేశారు. ఐదు గ్రామ పంచాయతీల తోనే భద్రాచలం అభివృద్ధి ముడిపడి ఉందని అన్నారు. ఈ విషయంపై ఇరు తెలుగు రాష్ట్ర ముఖ్య మంత్రులు అంగీకారానికి రావాలని ఆయన కోరారు. గ్రామ పంచాయతీల విలీనం ద్వారా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం భూములు తిరిగి తెలంగాణలో కలపడం వలన ఆలయ అభివృద్ధికి మరింత దోహదపడుతుందని ఆయన ఆకాంక్షించారు. భద్రాచలం నుండి పర్ణశాల వెళ్లాలంటే రెండుసార్లు ఆంధ్ర సరిహద్దులను దాటాల్సి ఉంటుందని దీంతో సరే హద్దు సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచల పట్టణంలో చెరువులు, ప్రభుత్వ స్థలాలు కబ్జా కు గురయ్యాయని, హైదరాబాద్ తరహాలోనే భద్రాచలంలో కూడా హైడ్రాను పటిష్టంగా అమలు అమలు చేసి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో 1/70, పిసా, వాల్టా చట్టాలను అధికారులు అమలు చేయడం లేదని విమర్శించారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని, ఏజెన్సీ ఏరియాలో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తూనే వారి హక్కుల పరిరక్షణకై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. పోలవరం నిర్మాణంతో ఆదివాసీలు తమ ఉనికిని కోల్పోతున్నారని అడవితో మమేకమైన వారి జీవనం ప్రశ్నార్థకమైందని ఆయన అన్నారు. పోలవరం నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీని అందించాలని డిమాండ్ చేశారు. గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఏర్పాటుచేసిన ఇసుక రీచ్ లను గిరిజనేతరులు బినామీ పేర్లతో చేజిక్కించుకొని గిరిజన చట్టాలను తుంగలో తొక్కిఇష్టానుసారంగా ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని, వీరి చేతిలో అమాయకులైన ఆదివాసీలు మోసపోతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ఇసుక దోపిడి భారీగా జరిగిందని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలను పటిష్టంగా అమలుపరచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. జగన్నాథపురం నుండి భద్రాచలం వరకు సింగిల్ రోడ్డు గా ఉన్న రహదారిని జాతీయ రహదారిగా మార్చి అంతర్రాష్ట్ర సరిహద్దులకు మెరుగైన రవాణా సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో టీజేఎస్ ఆధ్వర్యంలో భవిష్యత్తు పోరాటాలను నిర్వహించనున్నట్లు వివరించారు. అనంతరం టీఎస్ భద్రాచలం నియోజకవర్గం కో ఆర్డినేటర్లుగా పూనెం ప్రదీప్ కుమార్, ఆర్ రామారావును నియమించి టీజేఎస్ సభ్యత్వ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దేవదానం, ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జ్ బెల్లంకొండ నాగేశ్వరరావు, పినపాక నియోజకవర్గం ఇన్ ఛార్జ్ మూల నాగిరెడ్డి, టీజెఎస్ రాష్ట్ర నాయకులు నబి సాహెబ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కులాంతర ప్రేమ వివాహ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 24 (అక్షరంన్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణానికి చెందిన తేలు నారాయణ – విజయ కుమారి (లేటు )దంపతుల ఏకైక కుమారుడు పివై ఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రాకేష్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులపాడు గ్రామానికి చెందిన పూల ప్రభాకర్ – పెంటమ్మ ల ఏకైక కుమార్తె పూల సోనీ ల ప్రేమ వివాహ%శీ% ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కొత్త లింగాలలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో పార్టీ పెద్దలు, బంధువులు, శ్రేయోభిలాషుల మధ్య నిరాడంబరంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని ప్రేమ వివాహం చేసుకుంటున్న నూతన వధూవరులను అభినందించి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ, రాబోయే రోజులలో కుల, మతా%శీ%తర వివాహాలే ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నదని, యువతీ యువకులు ప్రగతిశీల సమాజాన్ని, అభ్యుదయ మార్గాన్ని, సమ సమాజ నిర్మాణాన్ని కోరుకుంటున్నారని, దీనివలన వరకట్న వేధింపు సమస్యలు, ఆత్మహత్యలు పూర్తిస్థాయిలో తగ్గే అవకాశం ఉందని ప్రేమ వివాహం చేసుకున్న జంటను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ కే పతే మొహమ్మద్, జిల్లా సిపిఐ నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు, ఎన్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాటిబండ్ల ప్రసాద్, ఇమ్మడి రామనాథం, అంబడిపూడి సత్యం, జక్కంపూడి వెంకటేశ్వర్లు, సిరిపురపు రవి, మరియు స్నేహితులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## వైరాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు..



**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 24 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ శాంతినగర్ (ఇందిరానగర్) ఎస్సీ కాలనీ నందు జై భీమ్ యువసేన యూత్ ఆధ్వర్యంలోని అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది. విగ్రహం ఏర్పాటు చేసిన వారిలో అందరూ కూడా రోజువారి కూలీ ఉండడమే విశేషంగా చెప్పవచ్చు. సందర్భంగా జై భీమ్ యువసేన యూత్ సభ్యులు మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పెట్టడం చాలా ఆనందంగా ఉందని. ఆనాడు అంబేద్కర్ చదువు ఉండకపోయి రాజ్యాంగం రాలేకపోయి ఉంటే మా నోటికి ముంత నడుముకి చీపిరి వచ్చేదని వారి పేర్కొన్నారు. బడి బయట ఉండి చదువుకొని బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగు నింపిన మహానుభావుడు అంబేద్కర్ అని వారు వెల్లడించారు. జై భీమ్ యువసేన యూత్ సభ్యులందరూ కూడా అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తామని అతను ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని యూత్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పమ్మి దాసు,కరిశ్ రమేష్, కాకాటి నరసింహారావు, కుక్కల నాగభూషణం, చలపతి, దానియేలు, కృష్ణ, సాయి, కాంతారావు, నరేష్, సైదులు,కాకాటి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హారిక నాయుడుకి మంత్రి పొంగులేటి అభినందనలు



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 24 (అక్షరంన్యూస్) ఖమ్మం :** జిల్లాకు చెందిన అడపా హారిక నాయుడు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాన్ని హారిక అందుకున్నారు. హారికను మంత్రి పొంగులేటి అభినందించి తన ఆశీస్సులను అందజేశారు. పదవికి న్యాయం చేయాలని సూచించారు.

## బస్టాండ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలి



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 24/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నిర్మిస్తున్న బస్టాండ్ నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయని దీంతో ప్రయాణి కులు మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని రోడ్డుమీదనిలబడిబస్సుల కోసంవేచిచూడాల్సి వస్తుందని బస్టాండ్ ని ర్మాణ పనులు త్వరగా పూర్తి అయ్యే విధం గా చర్యలు తీసుకుని నూతన బస్టాండ్ ను త్వరగా వినియోగంలోకి తీసుకురావా లని బీసీవిద్యార్థి విభాగం అధ్యక్షుడు లింగ మయ్య బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు మార్లు సాయిబాబు కుశలకంటి సాయిలు ఎల్లారె డ్డి ఆర్డీవో మన్నే ప్రభాకర్ కు మంగళావా రం వినతి పత్రాన్ని అందజేశారు.

## స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో పాల్గొన్న మణికొండ మున్సిపల్ కమిషనర్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 24 / అక్షరం న్యూస్ :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమానికి పెద్దపీట వేస్తున్నామని మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ వెల్లడించారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో ఇబ్రహీం బాగ్ చెరువు వద్ద స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా గుర్రపు డెక్క ను తొలగించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నామని అన్నారు. మన పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం కాపాడుకోవడమే కాకుండా విష జ్వరాల వ్యాప్తిని అరికట్టవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సంపత్, జవాన్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ అందజేత



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 24 (అక్షరంన్యూస్):** తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వైరా డివిజన్ ఆధ్వర్యంలో ఇటీవల ఖమ్మంలో వరదల్లో నష్టపోయిన పేద విద్యార్థులకు 20 వేల విలువ గల నోట్ బుక్స్ ను ఖమ్మం డిఇఓ సోమశేఖర శర్మ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొనతం ఉమాశంకర్ వైరా డివిజన్ ప్రెసిడెంట్ బోడెపుడి కిరణ్ సెక్రటరీ జె నరసింహారావు ట్రెజరర్ టికె ప్రసన్న మల్లికార్జున్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఇఓ వైరా డివిజన్ టిఆర్ఎస్ ఎంఏ సభ్యులను అభినందించారు.

## నవోదయ విద్యాలయములలో ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల గడువు పొడిగింపు

**-గడువును అక్టోబర్ 7 వ తేదీ వరకు పొడగింపు**



NAVODAYA VIDYALAYA SAMITI
An Autonomous Organization under
Ministry of Education, B-15, Sector-62, Noida
Gautam Buddha Nagar, Uttar Pradesh-201309

NOTIFICATION FOR EXTENSION OF DATE
FOR ONLINE SUBMISSION OF APPLICATIONS FOR CLASS VI JNVST-2025

Online Registration for **Jawahar Navodaya Vidyalaya Selection Test 2025** for admission to class VI session 2025-26 is in progress. The last date of submission of online application is further extended upto **07.10.2024** due to administrative reasons. The candidates may apply free of cost by visiting the NVS website https://navodaya.gov.in/ or https://cbseitms.rcil.gov.in/nvs/

The **correction window** for making modifications in online application forms by registered candidates in the fields **GENDER, CATEGORY (GENERAL/OBC/SC/ST), AREA (RURAL/URBAN), DISABILITY and MEDIUM OF EXAMINATION** will remain open for **two days** after the last date of submission of online applications.

ISSUED BY NAVODAYA VIDYALAYA SAMITI

**చొప్పదండి /కరీంనగర్, సెప్టెంబర్ 24 (అక్షరం న్యూస్ ):** జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్ట్ 2025- 26 విద్యా సంవత్సరమునకు గాను ఆన్లైన్ దరఖాస్తుల గడువు అక్టోబర్ 7వ తేదీ 2024 వరకు పొడిగించడం అయినదని ప్రిన్సిపాల్ శ్రీమతి. పి. మంగతాయారు తెలియజేశారు. అక్టోబర్ 8 మరియు 9వ తేదీలలో దరఖాస్తుదారులకు పొరపాట్లు సరిదిద్దుకొనుటకు అవకాశం కల్పించబడుతున్నదని తెలియజేశారు. (జెండర్, కేటగిరి, ఏరియా మరియు డిజేబులిటీ.) పై అవకాశమును సద్వినియోగం చేసుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీమతి. పి. మంగతాయారు కోరారు.

## వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- ఆర్డిఓ: మన్నే ప్రభాకర్**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 24/అక్షరం న్యూస్:** వసతి గృహాలపరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నే ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఎ ల్లారెడ్డి పట్టణ కేంద్రంలోనిఎస్సీ, బీసీ బాలి కల వసతిగృహాలను మున్సిపల్ కమిషన ర్ శ్రీహరి రాజుతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా వసతిగృహాల ఆవరణలో పరి శుభ్రత కొరకుమొక్కలను పెంచాలని వాటి ని సంరక్షించేవిధంగా చర్యలు తీసుకోవాల ని ఆదేశించారు సీజనల్ వ్యాధుల దృష్ట్యా అవరణలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని పిచ్చి మొక్కలను తొలగించాల నివసతి గృహ మ్యాట్రిన్స్ విజయశాంతి శారదలకు సూచించారు అదేవిధంగా వస తి గృహంలోచదువుకునే బాలికలకుమెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాల ని సూచించారు, వసతి గృహాల్లో శుభ్రత వి షయంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే సం బంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు .

## లిగోదావరిఖని వ్యాపార కూడలి లక్ష్మీ నగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** గోదావరిఖని పట్టణంలోని వ్యాపార కేంద్రం లక్ష్మీ నగర్ కళ్యాణ్ నగర్ వ్యాపార వాణిజ్య కూడలిలో మంగళవారం రాత్రి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పర్యటించారు. ఈ సందర్భంగా వ్యాపారులను ఆత్మీయంగా కలిసి పలకరించారు. ప్రధానంగా వ్యాపార కేంద్రం సుందరీకరణ నేపథ్యంలో వ్యాపారులు అందరు సహకరించాలని కోరారు. వర్తక వ్యాపారాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. పట్టణంలోని పట్టణంలో అభివృద్ధికి సూచనలు, సలహాలు, ఇవ్వాలని కోరారు. భవిష్యత్తులో వ్యాపార కేంద్రం ఊహించని రీతిలో అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు ఎప్పటికప్పుడు తనకు సంప్రదించి సూచనలు సలహాలు అభిప్రాయాలు నేరుగా వ్యక్తపరచాలన్నారు. ఎమ్మెల్యే వెంటా ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.




# వరద బాధిత విద్యార్థులకు అండగా ఏఐఎస్ఎఫ్

**- ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు పోటు**
**- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణి..**
**- వరద బాధిత విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి..**



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 24 (అక్షరంన్యూస్) ఖమ్మం :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదముప్పు ప్రాంతాల్లో సర్వం కోల్పోయిన విద్యార్థులకు ప్రభుత్వం తగు న్యాయం చేయాలనీ ఈ వరదల తాకిడికి విద్యార్థులు బుక్స్ బ్యాగ్స్ సర్టిఫికెట్స్. కొట్టుకుపోయాయి.ఈ వరదలు విపత్తుపై స్పందించిన ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి మున్నేరు వరద బాధిత విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి కార్యక్రమాన్ని మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం గిరి ప్రసాద్ భవన్ లో నిర్వహించినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు పోటు ప్రసాద్ మాట్లాడుతూ..... దేశంలో జరిగిన ప్రకృతి- విపత్తు సమయాల్లో ఏఐఎస్ఎఫ్ ఎప్పుడూ బాధితులకు అండగా నిలిచిందన్నారు. పోరాటాలు ఉద్యమాలు తోపాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మున్నేరు వాగు వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. వరద బాధిత విద్యార్థుల కు ఏఐఎస్ఎఫ్ ఎప్పుడూ అండగానే ఉంటుందని ఆయన తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ విపత్తు సంభవించిందని కొన్ని వేల కుటుంబాలు సర్వం కోల్పోయి వీధిన పడ్డాయని వారందరినీ మానవత దృక్పథంతో ప్రతి ఒక్కరు ఆదుకోవాలని ఆయన కోరారు ప్రభుత్వం వరద బాధిత విద్యార్థుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వరద బాధిత ప్రాంతాలలో విద్యార్థులకు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ ఇవ్వటంతో పాటు, వరద బాధిత విద్యార్థి కుటుంబాలను ఆదుకోవడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు పోటు పూర్ణచంద్రరావు. ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ. జిల్లా సహాయ కార్యదర్శిలు శివ నాయక్ వంశీ. జిల్లా నాయకులు రాకేష్ ప్రతా ప్ గోపి రోహిత్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైరా క్రాంతి కళాశాలలో జాతీయ సేవ వ్యవస్థాపక దినోత్సవం





**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 24 (అక్షరంన్యూస్):** వైరా క్రాంతి జూనియర్ కళాశాల ,ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సేవ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి స్ఫూర్తితో విద్యార్థులు నిజ జీవితంలో సేవా తత్పరత పెంచుకోవాలని సమాజ శ్రేయస్సు కోసం తమదైన శైలిలో ప్రతి ఒక్కరూ శ్రమించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు చదువుతో పాటుగా జ్ఞానాన్ని సేవా గుణాన్ని పెంపొందించుకోవాలని అర్థవంతమైన, భవిష్యత్తు నిర్మాణం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వివరించారు.?

ఎన్ఎస్ఎస్ చిహ్నం నిరంతరాయంగా మార్పును సూచిస్తుందని, మానవజాతి సంక్షేమాన్ని కోరుకుంటుందని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామస్తుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి, గ్రామ పునర్నిర్మాణం కోసం, వీలైనంత సహాయపడాలని సామాజిక సమస్యలపై అవగాహన కలిగి ప్రకృతి విపత్తుల సందర్భంగా సహకారాన్ని అందించాలని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని వివరించారు. అదేవిధంగా ప్లాస్టిక్ వాడకం, ధూమపానం, మద్యపానం, వాటి వల్ల కలిగే అనర్థాలను మీ గ్రామాలలో నివాస ప్రాంతాలలో తెలియజేయాలని సూచించారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్పిఓ లింగారావు, ప్రిన్సిపల్ కృష్ణారావు, మజీద్, వేణు,నరేందర్, నాగలక్ష్మి, చైతన్య, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళకు కుట్టు మిషన్ వితరణ

**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 24 (అక్షరంన్యూస్):** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరా సాయిబాబా మందిరం లో కొణతాలపల్లి నగేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు లయన్స్ సభ్యులు అమ్మ వాటర్ ప్లాంట్ అధినేత నగేష్ పుట్టినరోజు పురస్కరించుకొని వైరాకు చెందిన గరిడేపల్లి సత్యవతి అనే మహిళకు రాయతి తో కూడిన కుట్టు మిషన్ ను ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ చేతుల మీద గా వైరా సాయిబాబా మందిరంలో క్లబ్ సభ్యులతో కలసి అందించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి సభ్యులంతా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్ నుండి జీవనోపాధి కోసం అనేక ముంది మహిళలకు రాయితీతో కూడిన కుట్టు మిషన్లు అందించామని తెలిపారు. చాలామంది మహిళలు సద్వినియోగం చేసుకుని కుటుంబ పోషణకు తోడ్పడుతున్నారని అన్నారు. క్లబ్ నుండి అందించిన వాటిని లబ్ధిదారులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ దాస్ ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత క్లబ్ మహిళా కోఆర్డినేటర్ గద్దె నీరజ కట్ల సురేష్ గజ్జల కృష్ణమూర్తి డాక్టర్ దారెల్లి కోటయ్య పిచ్చిరెడ్డి రంగా సత్యనారాయణ తాటికొండ రాము తదితరులు పాల్గొన్నారు.



# మైనర్ బాలికపై లైంగిక దాడి: పోక్సో కేసు నమోదు

**కామారెడ్డి జిల్లా/కామారెడ్డి: ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 24/అక్షరం న్యూస్:** దేశవ్యాప్తం గా మహిళలు చిన్నారులపై అఘాయిత్యా లు నిత్యకృతంగా మారాయిఎన్ని చట్టాలు వచ్చినా కామాంధుల తీరు మారడం లేదు కన్నబిడ్డలను కాపాడుకోవడం తల్లిదండ్రు లకు కత్తి మీదసాములాగా మారింది తాజా గా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జీవదాన్ పాఠశాలలో చదువుకుంటున్న ఆరేళ్ల బాలి కపై పాఠశాలకు చెందిన పిఇటి నాగరాజు లైంగిక దాడి చేసినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు.పాఠశాలలోజరిగినఘటనపై సోమవారం పట్టణ పోలీసులు పిఇటి నాగ రాజ్ పై ఫోక్సో యాక్ట్ క్రింద కేసు నమోదు చేసి అతన్నిఅరెస్టు చేసి రిమాండ్ కు తర లించారు.విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలకు చేరుకొ ని యాజమాన్యంతో వాగ్వాదానికి దిగారు ఈ సంఘటనకు పూర్తి బాధ్యత పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపల్ దేనని వారిపై వెం టనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేస్తూ ఆందోళనకు దిగారు విషయం చి లికి చిలికి గాలివానలా మారి విద్యార్థుల తల్లిదండ్రులకు చేరడంతో వారు భారీ సం ఖ్యలో పాఠశాలకు చేరుకున్నారు. దాంతో గొడవ పెద్దగామారిందివిషయం తెలుసుకు న్న స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇం దుప్రియ స్థానిక కౌన్సిలర్లతో కలిసి పాఠశా లకు చేరుకొని పాఠశాల ఎదుట బైఠాయిం చి నిరసన వ్యక్తం చేశారు.ప్రిన్సిపల్ ను వెం టనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తరగతి గదుల్లో ఉన్న పిల్లలనువిద్యార్థి సం ఘాల నాయకులు బయటకు పంపడానికి ప్రయత్నించగా వారు భయంతో వణికి పో యారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకా రులను సముదాయించడానికి ప్రయత్నం చేసిన వారు వినకపోవడంతో డి.ఎస్.పి నాగేశ్వరరావు అక్కడికి చేరుకుని ఎంత నచ్చ చెప్పడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది మధ్యాహ్నంభోజనసమ యం కావడంతో పిల్లల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో వాతా వరణం ఒక్కసారిగా మరింతఉద్రిక్తంగా మా రింది పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీ సులు ఎంత ప్రయత్నించిన ఫలితం లేకపో వడంతో అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి అ క్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అయినప్పటికీ విద్యార్థి సంఘాల నాయకు లు ఆందోళనను మరింత ఉధృతంచేశారు. ప్రిన్సిపల్ రూమ్ లోకి చొరపడేందుకు ప్ర యత్నించగా ఆందోళనకారులను పోలీసు లు సముదాయించే ప్రయత్నంలో పోలీసు లకు ఆందోళనకారులకు మధ్యతోపులాట ఏర్పడడంతో ఆందోళనకారులుపోలీసుల పై రాళ్లు రువ్వారు దాంతో కామారెడ్డి పట్ట ణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి ఎస్సై రాజారాం లింగంపేట ఎస్సై అరుణ్ కుమార్ గాయప డ్డారు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు ఆందోళన లాఠీచార్జ్ చేశారు జి ల్లాఎస్పీ సింధు శర్మఆదేశాల మేరకు ప్రత్యే క బలగాలు రంగంలోకి దిగడంతోపరిస్థితి అదుపులోకి వచ్చింది అనంతరం జిల్లా ఎ స్పీ అడిషనల్ కలెక్టర్ తో పాఠశాలకు చేరు కొని ఆందోళనకారులతో మాట్లాడి వారికి సముదాయించడంతో పరిస్థితి అదుపులో కి వచ్చింది.





Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609